1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖి

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు　　తెలుగు దినపత్రిక

సంపుటి : 2　సంచిక : 48　ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్　బుధవారం 29 జనవరి 2025　పేజీలు 8　: వెల 5/-　ఒంగోలు

VOLUME : 02　ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE　Wednesday 29 january 2025 PAGES : 8 PRICE : 5/-




## కాంగ్రెస్ పార్టీకి మరో షాక్

- ఆప్‌కే ఆ కీలక మైనార్టీ నేత మద్ధతు!
- కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షాల మద్దతు సమకూర్చుకోలేకపోతోంది.
- తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్ వర్గం సహా మరికొన్ని ఇండి కూటమి పార్టీలు కాంగ్రెస్‌ను కాదని ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు
- లౌకికవాదుల ఓట్లు చీలకుండా చూడాలి
- ఈ క్రమంలో ముస్లిం ఓటర్లంతా కేజ్రీవాల్‌కే ఓటేసి గెలిపించాలని అజ్మల్ పిలుపు

# వారికి.. నో పదవులు!

- పార్టీని నమ్ముకున్న వారికే పదవులు
- నామినేటెడ్ పదవులు.. నేతలకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు
- ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి నామినేటెడ్ పోస్టులు వద్దు
- పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కాలి
- ఆబాధ్యత ఎమ్మెల్యేలు తీసుకోవాలి
- జూన్‌లోగా నామినేటెడ్ పదవులు భర్తీ
- 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలి
- మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు



**అమరావతి**

టీడీపీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జ్‌లతో సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. సీయూబీఎస్‌లో సభ్యులుగా ఉంటేనే నామినేటెడ్ పదవులకు సిఫారసులు చేయాలని నేతలకు సూచించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని... కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. చరిత్రలో తిరుగులేని విజయాన్ని అందించిన ప్రజలు, కార్యకర్తల ఆశలు తీర్చేందుకు, ఆకాంక్షల మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారికంటే.. ఎప్పటి నుంచో పార్టీలో ఉండి - మిగతా3లో



## జగన్ పాలనలో వైఫల్యాలు

- మంత్రి కందుల దుర్గేష్ హాట్ కామెంట్స్
- పభుత్వ పథకాలు పగడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపడతాం
- రాజధాని జిల్లాలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఉండటం జిల్లా అభివృద్ధికి మేలు జరుగుతుంది
- కౌలు రైతులకు కావాల్సిన రుణసదుపాయలపై బ్యాంకర్లతో మాట్లాడాం

**గుంటూరు**

జగన్ పాలనలోని వైఫల్యాల నుంచి ఏపీ కోలుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గుంటూరు జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించామని అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా - మిగతా3లో

## భారత జాలర్లపై శ్రీలంక నేవీ కాల్పులు

- తీవ్రంగా స్పందించిన ఎంఈఏ
- ఈ ఘటనలో ఐదుగురు మత్స్యకారుల గాయాలు
- దీనిపై న్యూఢిల్లీలోని శ్రీలంక యాక్టింగ్ హైకమిషనర్‌కు సమన్లు పంపిన భారత్
- తీవ్ర నిరసన వ్యక్తం చేసిన ఇండియా
- శ్రీలంక, భారత్ మధ్య ఉన్న జాలర్ల సమస్యను పరిశీలించాలని విదేశాంగ శాఖ ప్రకటన



# అస్తవ్యస్తంగా నాడు - నేడు

- జగన్ నాడు నేడు.. అసలు రహస్యం చెప్పిన కేంద్రం
- నాడు - నేడు కార్యక్రమంతో విద్యా ప్రమాణాలు దిగజారాయి
- అందుకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ బహిర్గతం
- నాటి అధికారులు చేసిన నిర్వాకాల వల్ల విద్యా వ్యవస్థ ఏ విధంగా కుదేలైందో గణాంకాలతో సహా సదరు నివేదిక




**న్యూఢిల్లీ**

గత వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో ఎంతో ఆర్భాటంగా నిర్వహించిన నాడు - నేడు కార్యక్రమంతో విద్యా ప్రమాణాలు దిగజారాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమం లోని డొల్లతనాన్ని కేంద్రం బయట పెట్టింది. ఈ కార్యక్రమం పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించింది. అందుకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ మంగళవారం న్యూఢిల్లీలో బహిర్గతం చేసింది. గత ప్రభుత్వంలో నాటి అధికారులు చేసిన నిర్వాకాల వల్ల విద్యా వ్యవస్థ ఏ విధంగా కుదేలైందో గణాంకాలతో సహా సదరు నివేదిక వివరించింది. 2018 నుంచి 2024 వరకు విద్యా ప్రమాణాలను ఈ నివేదికలో పొందుపరిచింది. అయితే.. 2022 నుంచి 2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలు దిగజారినట్లు సదరు నివేదికలో పేర్కొంది. మరి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలకు లెక్కల్లో కూడికలు, తీసివేతలు వంటివి కూడా రావడం లేదని ఆ నివేదికలో సోదాహరణగా వివరించింది. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే 6 నుంచి14 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలు - మిగతా3లో







## అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు

- 'ఏది సరైన పనో' ప్రధాని నరేంద్ర మోడీ అదే చేస్తారు
- ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌ను సందర్శించే అవకాశం ఉంది
- చైనా భారీగా టారిఫ్‌లు విధిస్తుంటుంది
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

## 31 నుండి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- రెండు విడుతలుగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు
- 31న ప్రసంగించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- తొలి విడత 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి
- ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడుతారు



# వారికి.. నో పదవులు!

-మొదటిపేజీ తరువాయి

పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చి చెప్పారు. పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని తెలిపారు. దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యాబ్స్ (క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్) విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ఇందులో చర్చించారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలని తేల్చి చెప్పారు

**ఆ ప్రచారాన్ని ఎండగట్టండి...**

ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వద్దకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. ప్రభుత్వ పని తీరును నిరంతరం పర్యవేక్షించుకుంటూ, మెరుగుపరుచుకుంటూ పనిచేయాలని నిర్దేశించారు. ఏడు నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామని.. ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని తెలిపారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని... ఈ విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలని ఆదేశించారు. గత 5 ఏళ్లు కార్యకర్తలు తిరుగులేని పోరాటం చేశారని.. వారి కష్టం



ఫలితమే మొన్నటి ఎన్నికల విజయమని చెప్పుకొచ్చారు. కార్యకర్తలను ఎప్పుడూ గౌరవించుకోవాలని... ఎన్నికలు అయిపోయాయి తాను ఎమ్మెల్యే, ఎంపి అయిపోయాను అని ఎవరూ భావించవద్దన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**అందులో మెంబర్‌గా ఉండాల్సిందే...**


వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యాబ్స్ (క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్) విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. పదవులు పొందే ప్రతి ఒక్కళ్లు పార్టీ స్ట్రక్చర్ అయిన క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్‌లో ఉండాలని... అలాంటి వారినే పదవుల కోసం నాయకులు సిఫారసు చేయాలని వెల్లడించారు. ఏ స్థాయి వారు అయినా క్యాబ్స్‌లో మెంబర్‌గా ఉండాలన్నారు. 214 మార్కెట్ కమిటీలు ఉన్నాయని 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని.. రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామని చెప్పారు. జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు పూర్తి చేస్తామని తెలిపారు. పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని.. దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని సీఎం అన్నారు.

**ఆ బాధ్యత ఎమ్మెల్యేలదే...**

మెంబర్‌షిప్ బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. మంత్రులు.. జిల్లాల్లో ఎమ్మెల్యేలతో కూర్చుని పార్టీ అంశాలపై చర్చించాలని.. సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. నరేగా పెండింగ్ బిల్లులు చెల్లించేలా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పని చేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే... ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పని చేసిన వారిని నేతలు ప్రోత్సహించాలని అన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే అని స్పష్టం చేశారు. ప్రజల్లో సంతృప్తి ఉండాలని.. భవిష్యత్‌పై నమ్మకం, భరోసా కలగాలని ఇదే కూటమి ప్రభుత్వ విధానమన్నారు. ఇప్పుడు ప్రజలకు ఏం చేస్తామని... భవిష్యత్ లో ఏం ఇస్తాం అనేది ప్రజలకు పార్టీ నేతలు వివరించాలన్నారు. పథకాలన్నీ ఇస్తామని... వైసీపీ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాని నేతలకు తెలియజేశారు. ఇప్పటికే వ్యవస్థలను గాడిలో పెట్టామని... రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# అరకు ఉత్సవ్ కోసం.. భారీగా నిధుల విడుదల

అమరావతి: అరకు వెళ్లే పర్యాటకులకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చలికాలంలో మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి అందాలను చూడటానికి పర్యాటకులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. శీతాకాలంలో అరకు లోయ అందాలు కనువిందు చూస్తుంటాయి. అయితే వీటిని చూసి సందర్శకులు మైమరిచిపోతుంటారు. అలాంటి వారి కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల తర్వాత మళ్లీ అరకు ఉత్సవ్ నిర్వహించడానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అరకు ఉత్సవ్ 2025 పేరిట ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టింది. అరకులో గిరిజన పండుగ చలి నిర్వహణ కోసం రూ.కోటి మంజూరు చేస్తూ పర్యాటక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 తేదీ వరకూ అరకు గిరిజన పండుగ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. అరకులో చలి పండుగతో పాటు ఫిబ్రవరి 23 తేదీ నుంచి 25 తేదీ వరకూ మారేడుమిల్లిలో పర్యాటక కార్యక్రమాలు నిర్వహించేందుకు అల్లూరి జిల్లా కలెక్టర్ అనుమతి కోరారు. ఈ మేరకు అరకు గిరిజన పండుగ నిర్వహించేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసింది. పులికాట్ సరస్సుకు వచ్చే ఫ్లెమింగో పక్షుల సందర్శన కోసం ప్రతి ఏడాది నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ కోసం కూడా రూ.కోటి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 31 నుంచి 3 రోజులపాటు అరకులో చలి పండుగ జరగనుంది. దీనికి సంబంధించి చలి ఉత్సవం పేరుతో ప్రభుత్వం పోస్టర్లు విడుదల చేసింది. జిల్లా కలెక్టర్, అధికారులు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ అరకు లోయకు చేరుకుని చలి పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. దేశంలోని గిరిజనుల సాంప్రదాయాలు, ఆచారాలను ఉత్సవాల ప్రాంగణంలో ప్రదర్శించేందుకు అనుమతిచ్చారు. స్టాల్స్ ఏర్పాటు చేయడానికి పలు స్థలాలను కేటాయించారు. జనవరి31న ఈ చలి పండుగకు ముందు, మారథాన్, స్పోర్ట్స్ ఈవెంట్‌లు.. పెయింటింగ్, రంగోలిలో పోటీలు కూడా నిర్వహించేలా ప్రభుత్వం రూపకల్పన చేపట్టింది.



# మెజార్టీ రాజ్యసభ సభ్యులు బీజేపీలోకేనా

విజయవాడ : 2019లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన నాలుగైదు నెలల తరవాత చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళ్లారు. ఆయన అలా వెళ్లడం ఆలస్యం ఇటు.. ఒక్క కనకమేడల రవీంద్ర తప్ప మిగతా రాజ్యసభ సభ్యులంతా బీజేపీలో విలీనమయ్యారు. వారు ఆషామాషీ వ్యక్తులు కాదు. చంద్రబాబుకు అత్యంత నమ్మకస్తులు అయిన సుజనా చౌదరి,సీఎం రమేష్, టీజీ వెంకటేష్ లాంటి వాళ్లు. వారిని చంద్రబాబే బీజేపీలోకి పంపించారని వైసీపీ నేతలు ఆరోపిస్తూ ఉంటారు. జగన్ కూడా పలుమార్లు అదే చెప్పారు. ఇప్పుడు సేమ్ అదే పరిస్థితి వైసీపీలో కనిపిస్తోంది. వైఎస్ జగన్ కుమార్తె గ్రాడ్యూయేషన్ కోసం లండన్ వెళ్లారు. విజయసాయిరెడ్డి హఠాత్తుగా రాజీనామా ప్రకటించారు. జగన్ తో మాట్లాడకుండా విజయసాయిరెడ్డి రాజీనామాలు చేసే అవకాశాలు లేవు. రాజ్యసభ సభ్యత్వంతో పాటు వైసీపీకి కూడా రాజీనామా చేశారు. అయితే తాను ఏ పార్టీలోనూ చేరనని వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. ఈ సందర్భంగా జగన్‌కు కృతజ్ఞతలు చెప్పారు అలాగే చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీ, అమిత్ షాల పేర్లను కూడా ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది. విజయసాయిరెడ్డితో వైఎస్ఆర్‌సీపీ ఎంపీల రాజీనామాలు ఆగే సూచనలు కనిపించడం లేదు. వైసీపీ తెర వెనుక రాజకీయాల్లో కీలకంగా మరికొందరు ఎంపీలు కూడా రాజీనామాలు చేస్తారని అంటున్నారు. మరో ఎంపీ అయోధ్య రామిరెడ్డి కూడా పదవికి రాజీనామా చేస్తారని అంటున్నారు. కానీ ఆయన తాను దావోస్‌లో ఉన్నానని వచ్చిన తర్వాత



మాట్లాడతానని చెబుతున్నారు. రాంకీ గ్రూపునకు యజమాని అయిన అయోధ్య రామిరెడ్డి జగన్ కు అత్యంత సన్నిహితుడు. ఆయన కొన్ని కీలక జిల్లాల వైసీపీ బాధ్యతలు చూసుకుంటూ ఉంటారు. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి లండన్ లో ఉన్న సమయంలో విజయసాయిరెడ్డి రాజీనామా నిర్ణయం తీసుకోవడం వ్యూహాత్మకమేనని భావిస్తున్నారు. పదవి కాలం ఇంకా మూడేళ్ల వరకూ ఉన్నా హఠాత్తుగా ఎందుకు పదవులు వదులుకుంటున్నారన్నది చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఇప్పుడు చేసే రాజీనామాల వల్ల ఆ పదవులన్నీ కూటమికే దక్కుతాయి కానీ వైసీపీ ఖాతాలో పడే అవకాశం లేదు. ఇప్పటికే వైసీపీ నుంచి ముగ్గురు రాజీనామా చేశారు. ఆ ముగ్గురిలో ఇద్దరు బీజేపీలో చేరి మళ్లీ ఎంపీలయ్యారు. మరొకరు టీడీపీలో చేరినా రాజ్యసభ సీటు వద్దనుకున్నారు. దాంతో ఆ సీటును సానా సతీష్ కు ఇచ్చారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి, రాజీనామా చేస్తే ఆ సీటు ఖచ్చితంగా కూటమి ఖాతాలోకి పోతుంది. అయినా ఆయన రాజీనామా చేస్తున్నారంటే.. అంతర్గతం తీసుకున్న నిర్ణయం మేరకు తీసుకున్నారని అనుకోవచ్చు. అదే నిజమైతే.. ఒకరిద్దరు తప్ప వైసీపీకి ?ందరు ఎంపీలు రాజీనామాలు చేసే అవకాశాలు ఉన్నాయి. విజయసాయిరెడ్డి రాజకీయాలకు దూరమని చెబుతున్నారు. వైఎస్ కుటుంబంతో, జగన్ తో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఆయన వేరే పార్టీలో చేరకపోవచ్చు .

అయితే ఆయన చేరినా బీజేపీ చేర్చుకునే అవకాశాలు ఉండవు. ఎదుకంటే జగన్ అక్రమాస్తుల కేసులలో ఆయన సహ నిందితుడు. ఏ 2గా ఉన్నారు. ఇంకెవరైనా రాజీనామాలు చేసినా వారు బీజేపీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. విజయసాయిరెడ్డి రాజీనామా ఖచ్చితంగా జగన్ కు తెలిసే జరిగి ఉంటుందని అంటున్నారు. లేకపోతే ఆయనకు చెప్పకుండా రాజీనామా చేసేంత పెద్ద కారణం ఉండబోదని అనుకుంటున్నారు. బీజేపీకి రాజ్యసభ సభ్యుల అవసరం ఉంది. వైసీపీకి బీజేపీ గుడ్ లుక్స్ లో ఉండటం చాలా అవసరం. లేకపోతే పార్టీని కాపాడుకోవడం కష్టమవుతుంది. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. చంద్రబాబు పార్టీని కాపాడుకున్నట్లే తన పార్టీని కాపాడుకోవాలని అనుకుంటున్నారని భావిస్తున్నారు. ఏది నిజమన్నది భవిష్యత్ పరిణామాలు చెబుతాయి.

## జగన్ పాలనలో వైఫల్యాలు..

-మొదటిపేజీ తరువాయి



అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు.

క్షేత్రస్థాయిలో జరగాల్సిన అంశాలపై జలవనరులు, వ్యవసాయం, నగర అభివృద్ధిపై సమీక్ష చేశామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు పగడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. రాజధాని జిల్లాలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఉండటం జిల్లా అభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. రైతుకు సంపూర్ణ సహకారం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వంలో మూడు ప్రధాన పార్టీలు కలిసి సమష్టిగా పనిచేస్తున్నాయని చెప్పారు. కౌలు రైతులకు కావాల్సిన రుణసదుపాయలపై బ్యాంకర్లతో మాట్లాడామని అన్నారు. ప్రభుత్వంలో మూడు ప్రధాన పార్టీలు కలిసి సమష్టిగా పనిచేస్తున్నాయన్నారు. గుంటూరు నగర అభివృద్ధిపై కూడా కొన్ని సమస్యలు చర్చకు వచ్చాయని.. వాటిపై కూడా దృష్టి పెట్టి త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## అస్తవ్యస్తంగా నాడు - నేడు




-మొదటిపేజీ తరువాయి


2018లో 63.2 శాతం ఉంటే... 2024 నాటికి అది 61.8 శాతానికి పడి పోయిందని సోదాహరణగా విపులీకరించింది. ఇక15 – 16 ఏళ్ల పిల్లలు స్కూలు నమోదు శాతం సైతం 2018లో 9 శాతం నుంచి 2024లో 1.3 శాతానికి తగ్గిందని స్పష్టం చేసింది. అలాగే మూడో తరగతి చదివే పిల్లల్లో రెండో తరగతి టెక్ట్స్ బుక్ చదివే సామర్థ్యం ఉన్న వారు 2018లో 22.4 శాతం ఉంటే.. 2022లో అది10.4 శాతానికి పడిపోగా.. 2024లో మళ్లీ అది 15.7 శాతంగా నమోదైందని %సూాజు=% నివేదిక తెలిపింది. ఐదో తరగతి చదివే పిల్లల్లో రెండో తరగతి పుస్తకాలు చదివే సామర్థ్యం 2018లో 59.7 శాతం ఉండగా.. 2022లో అది 36.4 శాతానికి దిగజారిపోయిందని..అయితే అది 2024లో 37.7 శాతంగా ఉన్నట్లు పేర్కొన్న సదరు నివేదిక గణాంకాలతో సహా విశదీకరించింది. అదే విధంగా ఐదో తరగతి చదివే విద్యార్థుల్లో బాగాహారం చేయగలిగిన వారు 2018లో 39.3 శాతం మంది ఉండగా.. అది 2022లో 29.6 శాతంగా ఉందని... అదే విధంగా 2024లో 36.2 శాతానికి తగ్గిపోయిందని పేర్కొంది. మరోవైపు ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో కనీసం రెండో తరగతి పుస్తకాలు చదవగలిగే వారు 2018లో 78.2 శాతం నుంచి 2022లో 66.4 శాతానికి.. 2024లో 56.2 శాతానికి పడిపోయిందంటూ పలు విషయాలు ఈ నివేదికగా ద్వారా బహిర్గతం చేసింది.

## బీజేపీ విజయం కోసం హస్తినకు చంద్రబాబు..

-మొదటిపేజీ తరువాయి

ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 5వ తేదీన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. దీంతో దేశ రాజధాని ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజు మధ్యాహ్నానికి తెలియనుంది. మరోవైపు గతేడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సైతం సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మహారాష్ట్రలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. దీంతో బీజేపీ సీనియర్ నేత, మాజీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ మరోసారి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అలాగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం సీఎం చంద్రబాబుతో ప్రచారం నిర్వహించాలని భావించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలంటూ ఆయనను కోరింది. అదీకాక.. ఎన్డీయే కూటమిలో టీడీపీ, జనసేన పార్టీలు భాగస్వామ్య పార్టీలుగా ఉన్నాయి. దీంతో దేశ రాజధాని న్యూఢిల్లో తెలుగు ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటికే పలుమార్లు ఆమ్ ఆద్మీ పార్టీ వరుసగా గెలుపొందింది. దీంతో ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. అయితే గతేడాది ఢిల్లీ మద్యం కుంభకోణం మనీ లాండరింగ్ వ్యవహారంలో ఆయనను ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో ఆయనను తీహాడ్ జైలుకు తరలించారు. దాదాపు కొన్ని నెలల పాటు ఆయన జైల్లో ఉన్నారు. ఆయనకు షరతులతో కూడిన బెయిల్ కోర్టు మంజూరు చేసింది. దాంతో బయటకు వచ్చిన కేజ్రీవాల్.. తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ క్రమంలో పార్టీలోని సీనియర్ నేత, మంత్రి అతిషిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేశారు. అయితే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు వేసే ఓటు ద్వారా తన నిర్దోషత్వాన్ని నిరూపించుకొని.. మళ్లీ సీఎం పీఠాన్ని అధిష్టాస్తానంటూ కేజ్రీవాల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. మరి ఢిల్లీ ఓటరు ఎవరికి పట్టం కట్టేది తెలియాలంటే ఫిబ్రవరి 8వ తేదీ వరకు వేచి ఉండక తప్పదన్నది సుస్పష్టం.

## పార్టీ మార్పుపై వైసీపీ మరో ఎంపీ కీలక వ్యాఖ్యలు




**అమరావతి :** వైసీపీ కీలక నాయకుడు విజయసాయి రెడ్డి తన రాజ్యసభ సభ్యాత్వానికి రాజీనామా చేసి సంచలనం సృష్టించాడు. అదే బాటలో మరో ఎంపీ కూడా పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలపై వైసీపీ ఎంపీ అయోధ్యరామిరెడ్డి స్పందించారు. తాను పార్టీ మార్పు వార్తలు అవాస్తవమని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో అప్ అండ్ డౌన్స్ ఉంటాయని, ఎన్నికల్లో ఓడినప్పుడు వచ్చే ఒత్తిళ్లను తట్టుకుని నిలబడే వ్యక్తి అసలైన రాజకీయ నాయకుడని అన్నారు. ఎమ్మెల్సీలపై కూడా ఒత్తిడి ప్రభావం ఉంటుందని అన్నారు. విజయసాయి రెడ్డి ఎందుకు పార్టీకి రాజీనామా చేసిన విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. సాయిరెడ్డి ఒత్తిళ్లకు తలొగ్గే వ్యక్తి కాదు. ఆయన రాజకీయాలకు ఎందుకు దూరంగా ఉంటున్నారో ఆయన వ్యక్తిగతమని వెల్లడించారు. కష్టాలు వచ్చినప్పుడే పోరాటాలు చేయాలి. నిలబడాలి. అప్పుడే పార్టీ మనుగడ కొనసాగుతుందని అన్నారు. రాజకీయాల్లో నుంచి వచ్చిన వారికి కష్టాలు తెలుస్తాయి. ఇతర రంగాల నుంచి వచ్చిన వారికి ఆ కష్టాలు అంతగా తెలియవని పేర్కొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా షణ్ముఖ వెలుగు దినపత్రిక కృషి

### ఎంపిడిఓ వి వసంతరావు నాయక్

**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జనవరి 28)**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా షణ్ముఖ వెలుగు దినపత్రిక నిరంతరం కృషి చేస్తుందని ఎంపిడిఓ వి వసంతరావు నాయక్ అన్నారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో షణ్ముఖ వెలుగు దినపత్రిక యర్రగొండపాలెం నియోజకవర్గ నూతన (తరువాయి 4లో...)

# కుల శవ రాజకీయాలు చేస్తే తొక్కి పడేస్తాం ఎమ్మెల్యే కందుల

### మీకు అధికారం పోయి ఆరు నెలలే
### కులాలు, శవాలను అడ్డం పెట్టుకుని కాదు
### చేతనైతే తనతో రాజకీయం చేయండి
### సల్లూరు ఘటన పై మార్కాపురం ఎమ్మెల్యే కందుల ఫైర్
### కుంభమేళకు వెళ్ళి స్నానమాచరించి మంచి బుద్ధిని తెచ్చుకోండి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 28)**

వైసిపి నాయకులు గ్రామాల్లో కుల, శవ రాజకీయాలు చేయొద్దని, అలా చేస్తే తొక్కిపడేస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం ఆయన పొదిలిలోని ఫైనాన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మూడు రోజుల క్రితం మండలంలోని టి సల్లూరు గ్రామంలో మృతదేహం అంత్యక్రియల సందర్భంగా వైసిపి నాయకులు రెచ్చగొట్టి కులాల మధ్య కుంపటి పెట్టడం సిగ్గుచేటన్నారు. ఆ గ్రామంలో దశాబ్దాలుగా రెండు కులాల మధ్య ఎటువంటి సమస్యలు లేకుండా ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఈ రెండు కులాల మధ్య చిచ్చు పెట్టారన్నారు. యాదవులకు ఓసి కులాలకు ప్రత్యేకంగా రెండు స్మశానాలు 60, 70 సంవత్సరాలుగా వాడుకలో ఉన్నాయన్నారు. ఈ ఆచారాన్ని కాదని గ్రామంలో చిచ్చు పెట్టే విధంగా అమాయకులైన యాదవులను రెచ్చగొట్టి వైసిపి నాయకులు శవరాజకీయం చేశారన్నారు. ఇలాంటి నీఛ రాజకీయాలు మానుకోవాలని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు పోలీస్, రెవెన్యూ యంత్రాంగం ఎంతో సమన్వయంతో పని చేసిందన్నారు. ఒక వర్గం మీద పంతాలు, పట్టుదలతో సమస్యను జటిలం చేశారన్నారు. యాదవుల స్మశాన సమస్య పరిష్కారానికి సర్వే నెంబర్ 46లో 110 సెంట్లు, 48/14 లో 26 సెంట్లు, 173లో ఒక ఎకరం, సర్వే నెంబర్ 9లో య.16.35 సెంట్లు అవకాశం ఉన్నా, వైసీపీ నాయకుల (తరువాయి 4లో...)

# రూ.కోటి బీమా నగదు కోసం చెల్లిని చంపిన కిరాతక అన్న

### ప్రమాదకర మృతిగా చిత్రీకరణ
### చాకచక్యంగా అరెస్ట్ చేసిన పోలీసులు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 28)**

కోటి రూపాయల భీమా నగదు కోసం సొంత చెల్లిని చంపిన కిరాతకుడైన అన్న మాలపాటి అశక్‌కుమార్‌ను అరెస్టు చేసినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. పొదిలి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పొదిలి పట్టణానికి చెందిన మాలపాటి సంధ్యకు వివాహమై, ఆమె గర్భ సంబంధిత వ్యాధితో బాధపడుతూ, పిల్లలు పుట్టకపోవడంతో భర్త నుండి విడాకులు పొందింది. అప్పటి నుండి మృతురాలు పునుగోడులోని ముద్దాయి అశోక్ కుమార్ ఇంట్లోనే ఉంటూ ఉంది. కానీ ముద్దాయి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో బాగా అప్పులలో కూరుకుపోయాడు. ఎలాగైనా అప్పుల నుండి బయటపడాలని ఆలోచిస్తూ, ఒక పథకం ప్రకారం తన చెల్లెలి సంధ్య పై సుమారు కోటి రూపాయల వరకు వేరు, వేరు కంపెనీలలో ఇన్సూరెన్స్ చేయించి, వాటిని పొందాలని ఉద్దేశ్యంతో ఫిబ్రవరి 4, 2024న హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళాలి అనే నెపంతో ఆమెను ఒంగోలుకు అతని కార్‌లో తీసుకుని వెళ్లాడు. తిరిగి వచ్చే సమయంలో ఆమెకు నిద్ర మాత్రలు ఇచ్చాడు. దీంతో ఆమె స్పృహ లేకుండా నిద్ర పోతున్న సమయంలో పొదిలి పట్టణంలోని హెచ్‌పి పెట్రోల్ బంకు వద్ద గల నిర్మానుష్య ప్రదేశం వద్దకు తీసుకొని వెళ్లాడు. ఆమె గుండెల పై కూర్చుని ముఖం పై దిండుతో గట్టిగా అధిమి ఆమెకు ఉపిరి ఆడకుండా చేశాడు. ఆమె గొంతు నులుమి చంపి దానిని రోడ్డు ప్రమాదంలా (తరువాయి 4లో...)

# ఎమ్మెల్యే ఉగ్ర రచ్చబండ



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 28)**

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నారు. సిఎస్‌పురం మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. మండల నాయకులతో పాటు పలు గ్రామాలకు వెళ్ళి రచ్చబండ తరహాలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో రెవిన్యూ సమస్యల పై బాధితులు ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేశారు. ప్రతి గ్రామంలో భూ సమస్యల విషయమే అడుగుతుండడంతో రీ సర్వే ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.



భూ సమస్యల పై రెవెన్యూ అధికారులు స్పందించకపోతే తన దృష్టికి తేవాలన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులను ఆయన పరిశీలించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యల పై మాట్లాడారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, మాలకొండయ్య, తిరుపతయ్య, తదితరులు ఉన్నారు.



# పీసీపల్లి వైసీపీలో వర్గపోరు

### కన్వీనర్ పదవి కోసం రెండు వర్గాలు కుస్తీ
### బహిర్గతమైన గ్రూపుల పోరు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 28)**

పార్టీ పదవులు వైసీపీలో అగ్గిరేపింది. వైసీపీ మండల కన్వీనర్ పదవి కోసం పీసీపల్లి మండల నాయకులు రెండు వర్గాలుగా విడిపోయారు. కన్వీనర్ పదవి మాకంటే మాకంటూ పోటీ పడుతున్నారు. మండల వైసీపీ కన్వీనర్ జడ్పీటిసి భర్త ఓకె రెడ్డిలు ఒక వర్గంగాను, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు




జయరాంరెడ్డి, పులి వెంకటేశ్వరెడ్డిలు మరో వర్గంగా విడిపోయారు. కన్వీనర్ పదవి మాకే కావాలంటూ ఇరు వర్గాలు వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల యాదవ్ పై ఒత్తిడి తెస్తున్నారు. సోమవారం జయరాంరెడ్డి వర్గం ఇన్‌ఛార్జి దద్దాల ను కలిసి కన్వీనర్ పదవి తనకు కాని లేక కమ్మ సామాజికవర్గంలోని యారవ నరసింహంకు కాని ఇవ్వాలని పట్టుబట్టారు. కన్వీనర్‌ను మార్చి కొత్త వారికి అవకాశం ఇస్తేనే పార్టీ బలోపేతం అవుతుందని వారు దద్దాల దృష్టికి తీసుకెళ్ళారు. అయితే మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ముఖ్య అనుచరులుగా ఉన్న కొద్ది మంది మాత్రమే కన్వీనర్ పదవి మార్చాలని అంటున్నట్లు జడ్పీటిసి వర్గం ఆరోపిస్తుంది. జడ్పీటిసికి అనుకూలంగా ప్రస్తుత కన్వీనర్ వ్యవహరిస్తుండడం వలనే ఆయనను మార్చమని కోరుతున్నట్లు మరి కొందరు అంటున్నారు. వైసీపీ పార్టీ పీసీపల్లి మండలంలో బలహీనపడతుందని పార్టీకి పూర్వ వైభవం (తరువాయి 4లో...)

# కుల శవ రాజకీయాలు చేస్తే తొక్కి పడేస్తాం

## ఎమ్మెల్యే కందుల



అవకాశవాద, దిగజారుడు రాజకీయాలకు యాదవులను వాడుకున్నారన్నారు. సమస్య పరిష్కారానికి అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. అటువంటి వారి పై కేసులు పెట్టాలని, అరెస్టు చేయాలనడం సిగ్గుచేటన్నారు. యాదవ సమాజిక వర్గాన్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుకునేందుకు వైసిపి నాయకులు కుటిల ప్రయత్నాలు చేశారని విమర్శించారు. దీని కోసం ఎక్కడి నుంచో ఒక నాయకుడిని తీసుకొచ్చి సమస్యను మసి పూసి మారేడు కాయ చేశారన్నారు. గత ఏడు నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో యువ నేత నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో ప్రజా రంజక పరిపాలన సాగుతుందన్నారు. అధికారం కోల్పోయిన వైసీపీ నాయకులు ఆరు నెలలకే బీసీలను అడ్డం పెట్టుకొని చేసే కుట్రలు, కుతంత్రాలు మానుకోవాలని హితవు పలికారు. మీ కుటిల బుద్ధులు మారాలంటే మహా కుంభమేళాలో గంగలో మునగడం తప్ప మరో మార్గం ఏమీ లేదని సూచించారు. దయ చేసి మార్కాపురం నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎన్నడూ కుల, శవ రాజకీయాలు జరగలేదని, వీటిని నియోజకవర్గ ప్రజలందరూ ఆక్షేపిస్తున్నారని, వారందరి తరుపున తాను మీకు చేతులెత్తి మొక్కుతున్నాను మరో మారు ఇలాంటి నీఛమైన శవ, కుల రాజకీయాలు చేయద్దు అని ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాజీ జడ్పీటిసి కాటూరి వెంకట నారాయణబాబు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ బాషా, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జున, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, తెలుగుయువత మండల అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, బుచ్చిబాబు, మాజీ ఉపసర్పంచ్ జిలానీ భాష, టి సల్లూరు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రూ.కోటి బీమా నగదు కోసం చెల్లిని చంపిన కిరాతక అన్న

చిత్రీకరించదానికి, కార్‌ను ఒక చెట్టుకు గుద్ది, అందరిని నమ్మించే ప్రయత్నం చేశాడు. తదుపరి ముద్దాయి యొక్క స్నేహితుడి ద్వారా పొదిలి ప్రభుత్వ హాస్పిటల్‌లో పోస్ట్ మార్టం చేసే వ్యక్తితో మాట్లాడి ముద్దాయి అతని చెల్లిని చంపటానికి ఇచ్చిన మత్తు టాబ్లెట్ విసరలో నుండి తొలగించు నిమిత్తం పోస్ట్ మార్టం చేసే వ్యక్తికి రూ.3.50 లక్షలను ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నాడు. దానిలో పోస్ట్ మార్టం చేసిన వ్యక్తికి రూ.3 లక్షలు ఇచ్చాడు. వారు ముందుగా వేసుకొన్న పథకం ప్రకారం వారు మార్చిన విసరను లాబ్స్‌కు పంపి ఈ కేసులో సాక్షాలను రూపు మాపాడు. పోలీసులకు వచ్చిన అనుమానం మేరకు కేసును లోతుగా పరిశీలన చేసి ఏడాదిగా విచారించి నిజాన్ని నిగ్గు తేల్చారు. కేసులో ప్రతిభ చూపిన పోలీసులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా షణ్ముఖ వెలుగు దినపత్రిక కృషి

సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనతి కాలంలో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం కల్పించుకున్న ప్రతిక షణ్ముఖ వెలుగు అన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల సమస్యలను తీర్చడంలో ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. పెద్ద పత్రికల సరసన చేరి ప్రజల మన్ననలు అందుకోవడంతో పాటు దినదిన అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపిఓ మరియదాసు, షణ్ముఖ వెలుగు దినపత్రిక యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి కృపాదానం, పుల్లలచెరువు ప్రతినిధి యల్ మరియదాసు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీసీపల్లి వైసీపీలో వర్గపోరు

రావాలంటే కన్వీనర్‌ను మార్చాలని జయరాంరెడ్డి వర్గం అంటుంది. మాజీ సింగిల్ విండో ఛైర్మన్ జయరాం రెడ్డికి జడ్పీటిసి భర్త ఓకె రెడ్డిల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. వారిద్దరి మధ్య వివాదమే కన్వీనర్ పదవి పై పోటీ నెలకొందని వైసీపీ వర్గాలు అంటున్నాయి. జడ్పీటిసి వర్గం మంగళవారం ఇన్‌ఛార్జి దద్దాల యాదవ్‌ను కలిసేందుకు కనిగిరి వెళ్ళగా ఆయన అందుబాటులో లేనట్లు తెలుస్తోంది. వైసీపీ కన్వీనర్ పదవి కోసం రెండు వర్గాలుగా ఏర్పడ్డ నాయకులను సమన్వయం చేసే సత్తా ఇన్‌ఛార్జి దద్దాలకు ఉందా అన్న అనుమానం పార్టీ కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే బుర్రా కందుకూరులో తన పప్పులు ఉడకవని గ్రహించి కనిగిరి వైసీపీలో తన ముఖ్య అనుచరుల ద్వారా పార్టీలో గ్రూపులు చేస్తున్నారనే దద్దాల వర్గం ఆరోపిస్తుంది. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కన్వీనర్ ల ఎంపిక పూర్తి చేసి పార్టీ అధిష్టానానికి ఇన్‌ఛార్జి దద్దాల జాబితా పంపాడని ఆయన అనుచరులు అంటున్నారు. కనిగిరి మండల కన్వీనర్‌గా మడతల కస్తూరిరెడ్డి, పామూరు మండల కన్వీనర్‌గా గంగసాని హుస్సేన్‌రెడ్డి, సిఎస్‌పురం మండల కన్వీనర్‌గా మల్లిఖార్జునరెడ్డి, హనుమంతునిపాడు మండల కన్వీనర్‌గా యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, పీసీపల్లి మండల కన్వీనర్ గా గోపవరపు బొర్రారెడ్డి లను ప్రతిపాదించి పంపినట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కనిగిరి పట్టణ అధ్యక్షులుగా ప్రస్తుతం బుర్రా ముఖ్య అనుచరుడు సానికొమ్ము రంగనాయకుల రెడ్డి ఉన్నారు. ప్రజా బలం లేని రంగనాయకులరెడ్డిని తొలిగించి పట్టణానికి చెందిన ఆర్యవైశ్యుల్లో బలమైన నాయకునికి పట్టణ అధ్యక్ష పదవి కట్టబెట్టాలని పార్టీ నాయకులు కోరుతున్నట్లు తెలుస్తోంది. అయితే బుర్రా వర్గం మాత్రం ఇన్‌ఛార్జిగా దద్దాల కొనసాగింపు జరగదని, మళ్లీ బుర్రానే ఇన్‌ఛార్జిగా వస్తారని, దద్దాల ఆధ్వర్యంలో జరిగే పదవుల ఎంపికంతా తాత్కాలికమేనని బుర్రా వర్గం ఆరోపిస్తుంది. కానీ దద్దాల మాత్రం బుర్రా దూరంగా పెట్టిన రెడ్డి సామాజికవర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ తన పట్టు పెంచుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్థిక, అంగ బలం పూర్తిగా ఉన్న వారికే పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇన్‌ఛార్జిగా నియమిస్తారనే చర్చ కనిగిరిలో జోరుగా సాగుతోంది....! వైసీపీలోని వర్గ పోరు తీవ్రస్థాయికి పోతుండడంతో పార్టీ తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి....!


# ఇదేం మంచు రా బాబు..!

### హెడ్ లైట్ వేస్తే కాని కానరాని వాహనాలు
### మంచుతో వాహనదారులు ఇబ్బందులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 28) ఒంగోలు నగరంలో తెల్లటి మంచు కురవడంతో విపరీతమైన చలి, వాహనాలు కనపడక నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరం అంతా అలాగే ఉంది తెల్లటి పొగ మంచు ఉదయం 9 గంటల వరకు కురుస్తూనే ఉంది. హెడ్ లైట్ వేసుకొని దగ్గరికి వెళ్తే గాని వాహనాలు కనిపిస్తున్నాయి.









# బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో "సంవిధాన్ గౌరవ్ అభయాన్"



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 28)

బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో స్థానిక రైజ్ కళాశాల నందు "సంవిధాన్ గౌరవ్ అభయాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు పువ్వాడ దామోదర్ చౌదరి పాల్గొని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం గురించి, హక్కులు, విధులు, కుల, మత అసమానతులను విభేదాలు లేకుండా జీవన వైవిధ్యానికి ఏ విధంగా జీవన విధానంలో తోడ్పడుతుందో తెలిపారు. అదేవిధంగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి పదవి చేపట్టిన రోజు నుంచి ఇప్పటివరకు కూడా అంబేద్కర్ ఆశయాలను సంక్షేమ పథకాలలోనూ అభివృద్ధి పదాలలో అన్ని రంగాలలో ముందంజలో ఉంచారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి తలుపుల నాయక్, ఉపాధ్యక్షులు కాకర్ల నాగ శేషు, మాదాల నరేష్, సింగోత్ రాజేష్ వర్మ, బిజెపి యువ నాయకులు పెండ్యాల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ గురించి రైతులకు అవగాహన





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 28)

మండలంలోని కాకర్ల గ్రామంలో మండల వ్యవసాయాధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన "ఫార్మర్ రిజిస్ట్రీ " కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించారు. దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్) కేటాయించటం జరుగుతుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారు. ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత రైతుకు 14 అంకెల ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసులు బాటను కల్పించనున్నారు. అయితే భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు అర్హులన్నారు. రైతు ఆధార్ సంఖ్య, పట్టాదారు పాసుబుక్, ఫోన్ నంబర్ ను నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన రైతులను గుర్తించటం, ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల రాయితీలు, భూ ఆధారిత చెల్లింపులు అయినటువంటి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట నష్టపరిహారం, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీ ద్వారా వ్యవసాయ పనిముట్లు అందించుట మొదలైనవి, ఫార్మర్ రిజిస్ట్రీ నంబర్ ఉన్నవారికి ప్రయోజనం కలుగుతుందన్నారు. అనంతరం క్షేత్ర పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు బ్రహ్మం, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీత నాగేశ్వరరావుకు ఘన సన్మానం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 28)

ప్రకాశం జిల్లాలో ఉత్తమ అవార్డు గ్రహీత మల్లెల నాగేశ్వరరావుకు మంగళవారం తెలుగునాడు యూనియన్ మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిజి నజీర్ బాబు, డిఎస్ టీవీ కృష్ణారావు, రమేష్, మాధవరెడ్డి, ఎన్ రమేష్, ఎన్ ఉమామహేశ్వరరావు, తెలుగు నాడు యూనియన్ నాయకులు, కార్మికుల పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు మానవత సంస్థ ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 28)
పొదిలి నగర పంచాయతీలోని పొదిలమ్మ నగర్‌లో మంగళవారం మృతి చెందిన గంట వెంకటేశ్వర్లు అంత్యక్రియలకు మానవత సంస్థ, పొదిలి శాఖలోని దాతల సహకారంతో రూ.5,000ల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మానవత పొదిలి ఛైర్మెన్ మువ్వల పార్ధసారథి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి కె యల్లమందారెడ్డి, డైరెక్టర్‌లు కాటూరి వెంకట నారాయణ బాబు, జి శ్రీను, మండల కార్యదర్శి అశోక్ బండి, మీడియా ప్రతినిధి బాజీ కరీముల్లా, సభ్యులు బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పతినిధులు ప్రస్తావించిన సమస్యల సమాచారాన్ని నివేదించాలి

### కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 28)
ప్రజా పతినిధులు ప్రస్తావించిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపడంతో పాటు అందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తనకు నివేదించాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఫిబ్రవరి నెలలో డీఆర్‌సీ సమావేశం ఉన్న నేపథ్యంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలిసి అన్ని శాఖల ఉన్నతాధికారులతో ప్రకాశం భవనంలో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నవంబరులో జరిగిన డి.ఆర్.సీ. సమావేశంలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై ఈ సందర్భంగా ఆమె ఆరా తీశారు. దీనితోపాటు వచ్చే సమావేశానికి అన్ని శాఖల ఉన్నతాధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సన్నద్ధం కావాలని ఆదేశించారు. దీనికోసం ఇప్పటినుంచే క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించి సమగ్ర సమాచారము అందుబాటులో ఉంచాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, సీపీవో వెంకటేశ్వర్లు, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా వైసిపి నాయకుడు వీరం బ్రహ్మారెడ్డి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 28)
కనిగిరి మండలం ఏరు వారి పల్లి పంచాయతీ పరిధిలో గంగపాలెం జడ నారయ్య గుండెపోటుతో మరణించడం జరిగింది. తేదీ 27-1-2025సోమవారం ఉదయం ఏరువారిపల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య ఫోన్ కాల్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగింది. వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి , మేడం కృష్ణారెడ్డి, కనిగిరి వైసిపి ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించి తక్షణమే ఆర్థిక సాయం అందించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో దళిత సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఏరువారిపల్లి వైసిపి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మేడం కృష్ణారెడ్డి మాదిగ పల్లి వచ్చి గంగపాలెంలో కొన్ని కుటుంబాలను దళిత సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఏపీ దళిత వేదిక ప్రకాశం జిల్లా అధ్యక్షులు గోచి పతల చిన్నబాబు మాట్లాడుతూ దళిత కుటుంబాలను ఆదుకున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అనధికారికంగా నిర్మించిన కూరగాయల షెడ్లు తొలగింపు

### ఆందోళన చేపట్టిన కూరగాయల షాపుల యజమానులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 28)
దామోదర సంజీవయ్య కూరగాయల మార్కెట్ లోపల అనధికారికంగా నిర్మించిన కూరగాయల షెడ్లను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఒంగోలు నగరంలోని సంజీవయ్య కూరగాయలు మార్కెట్ లోపల టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్, పోలీసు సిబ్బందితో ఆక్రమణలు తొలగించారు. దీంతో కూరగాయల షాపుల యజమానులు మార్కెట్ ముందు రెండు వైపులా రోడ్ల పై తోపుడు బండ్లను అడ్డంపెట్టి, అలాగే రోడ్డుపై బైఠాయించి రోడ్‌ను బ్లాక్ చేసి ఆందోళన చేశారు. కమిషనర్ డౌన్ డౌన్ అంటూ ఆందోళన చేశారు. కూల్చివేతను ఆపకపోతే పెట్రోల్ పోసుకుంటానని కూరగాయలు అమ్ముకునే యజమాని అధికారులను బెదిరించడం జరిగింది. దీంతో అక్కడ పోలీసులు ఆ పెట్రోల్ డబ్బాను లాక్కున్నారు. అక్కడ ఉన్న నగరపాల సంస్థ అసిస్టెంట్ కమిషనర్ టి.రాంగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి సంజీవయ్య కూరగాయల మార్కెట్లో అనధికారికంగా నిర్మించుకొని ఏర్పాటు చేసుకున్న వ్యాపార షాపులను వెంటనే తొలగించాలని మైకు ద్వారా ప్రచారం చేసామని అన్నారు. ఎవరు నగరపాలక సంస్థ అధికారులు ఆదేశాలను లెక్కచేయకుండా ఉండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆక్రమణ తొలగించామని, ఎవరు కూడా షాపులను మార్కెట్ లోపల ఏర్పాటు చేయరాదని అన్నారు. మార్కెట్లో అద్దె షాపులు వారు వ్యాపారాలు జరుపుకుంటున్నారని వారు కాకుండా అనధికారికంగా కొంతమంది వ్యాపారాలు చేసుకుంటూ ఆటంకంగా ఉందన్నారు. అందుకోసం ఈ చర్యలు తీసుకున్నామన్నారు. తొలగించిన షాపులను వెంటనే సాయంత్రం లోపు ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులు ఆదేశించారు.















# అధికారికంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

### ఇచ్చిన మాట నెరవేర్చిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 28)



దైవభక్తి ఆధ్యాత్మిక చింతన, పరోపకారం, సేవా తత్పరత తదితర సుగుణాలకు చిరునామా ఆర్యవైశ్యులని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు(ఏపీ) కళావిభూషణ్ డాక్టర్ చీదేళ్ల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపే ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారని చెప్పారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని ఎన్నికల ముందు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఐతే ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోనికి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జీవో విడుదల చేసిందని వివరించారు. ఈ సంవత్సరం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 31వ తేదీన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా పెనుగొండలోని అమ్మవారి ఆలయంలో నిర్వహించనున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడమే కాకుండా, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెనుగొండ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందనున్నట్లు చెప్పారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు, ఆర్యవైశ్యుల మనోభావాలను ఎప్పటికప్పుడు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించడంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్, మాజీ మంత్రి టీజీ వెంకటేష్ లకు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు (ఏపీ) కళా విభూషణ్ డాక్టర్ చీదేళ్ళ నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

# దివ్యాంగులకు పరికరాలు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 28)



కనిగిరిలోని అమరావతి గ్రౌండ్( ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి క్యాంప్ కార్యాలయం)లో దివ్యాంగులకు పరికరాల పంపిణీ కార్యక్రమాలకు దరఖాస్తులు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. 30వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంకాలం 3 గంటల వరకు దరఖాస్తులు సేకరణ ఉంటుందన్నారు. ఈ క్యాంపుకి ఏ జిల్లా నుంచి అయినా ఏ మండలం నుంచి అయినా ఏ ఊరు నుంచి అయినా ఈ క్యాంపు కి వచ్చి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వికలాంగులకు దరఖాస్తులు చేసుకుని పరికరాలు,, బ్యాటరీ ట్రై సైకిల్స్, ట్రై సైకిల్స్, చేతి కర్రలు, వీల్ చైర్లు, వినికిడి మిషన్లో, బ్లైండ్రాలకు స్టిక్స్, వృద్ధులకు వీల్ చైర్లు, పత్తి ఒక్కరు ఒక్కరు వచ్చి పరికరాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రార్థిస్తున్నా, దరఖాస్తుకు వచ్చేటప్పుడు తీసుకు రావలసిన సర్టిఫికెట్స్‌లు వివరించారు. వాటిలో సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, యుఐడి కార్డ్, రెండు ఫోటోలు, జిరాక్సులు తీసుకొని రావాలన్నారు. సమాచారం కోసం వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు ను 9440565496 ను సంప్రదించాలని కోరారు.

# కులవృత్తులను ప్రోత్సహించడం

### పీఎం విశ్వకర్మ ముఖ్య ఉద్దేశం

### డిఆర్‌డిఎ, వెలుగు పీడీ టిఎన్ శోభన్ బాబు

(షణ్ముఖ వెలుగు, తిరుపతి, జనవరి 28)
కుల వృత్తులను ప్రోత్సహించి వారికి ఆర్థిక చేయూత అందించడం పీఎం విశ్వకర్మ ముఖ్య ఉద్దేశం అని డిఆర్డిఏ, వెలుగు పీడీ టిఎన్ శోభన్ బాబు తెలియజేశారు. మంగళవారం తిరుపతి డిఆర్‌డిఏ మీటింగ్ హాలు నందు ప్రధానమంత్రి విశ్వకర్మ పై జిల్లాస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో కుండలు, చెప్పులు కుట్టే వారు, శిల్పం తయారీదారులు, బాస్కెట్ మేకర్, డాల్, టాయ్ మేకర్, లాక్ స్మిత్, హామర్(సుత్తి), టూల్ బిట్ మేకర్, ఫిషింగ్ నెట్ మేకర్, బోట్ మేకర్ వంటి కులవృత్తులు చేయు వారు నమోదు చేసుకుని శిక్షణ పొందినట్లయితే వారికి టూల్ కిట్టు ప్రోత్సాహంగా అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్



ఎంఎస్ఎంఈ బివిఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ చేతి పనిముట్లతో పనిచేయు చేతి వృత్తుదారులు రిజిస్ట్రేషన్ కు అర్హులు అన్నారు. రిజిస్ట్రేషన్ 18 సంవత్సరాలు నిండిన వారు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. వారికి శిక్షణ ఇచ్చి ఐడి కార్డు ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఒక కుటుంబానికి ఒకరే అర్హులు అన్నారు. డిస్టిక్ ఇండస్ట్రీస్ అధికారి రామ్మూర్తి మాట్లాడుతూ వీరికి యంత్ర సామాగ్రి అవసరమైన వారికి మెలుకవులు



అందించడం జరుగుతుందన్నారు. ఎల్‌డిఎం విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి మొదట విడత లక్ష రూపాయల వరకు లోన్ మంజూరు చేస్తారు 18 నెలల్లో రీపేమెంట్ చేస్తే రెండో విడత రెండు లక్షల వరకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ లోకనాథం మాట్లాడుతూ వారు శిక్షణ పొందిన అంశాలలో నేర్చుకున్న వాటిని నైపుణ్యంతో చేసి వాటిని మార్కెట్ చేసుకునేందుకు మెలుకవులు తెలియజేశారు. శిక్షణ అనంతరం గతంలో శిక్షణ పొందిన కొందరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిడి పి ప్రభావతి, డిపిఎం జీవనోపాదులు టి ధనంజయ రెడ్డి, ఆదినారాయణ, దూరవాసులు నాయుడు, తిరుపతి ఏపీఎం నాగేశ్వరరావు, మెప్మా విభాగం నుంచి ఏవో శ్రీనివాస్, డిపిఓ కార్యాలయం అధికారి ప్రభురెడ్డి పాల్గొన్నారు.

# ఉత్తమ యాజమాన్య పద్ధతుల పై వెంపాడు పొగాకు రైతులకు అవగాహన






(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 28)

ఒకటో పొగాకు వేలం కేంద్రం పరిధిలోని ఆదర్శగ్రామం వేంపాడు గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న 2024- 25 పంట కాలానికి సంభందించి ఉత్పత్తి, ఆకు రెలుచుట, క్యూరింగు, గ్రేడింగ్, బేల్లుకట్టటం మొదలగు విషయాలు మీద రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడానికి వేలం నిర్వహణాధికారి ఎమ్ కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో పొగాకు ఉత్పత్తి పై రోజు రోజుకు ఆంక్షలు పెరుగుతున్న నేపథ్యంలో పొగాకు పంటను నమ్ముకున్న రైతు సోదరుల ఉనికి మరియు అభ్యున్నతికి వివరించారు. పాటించవలసిన మార్గదర్శకాలు వివరించారు. రోజు రోజు కీ పెరుగుతున్న ఆంక్షలు మరియు తరిగి పోతున్న మార్కెట్టు దృష్ట్యా రైతుసోదరులు నాణ్యమైన పొగాకు ఉత్పత్తి మీద దృష్టి పెట్టాలని సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పొగాకు అనగా అన్యపదార్థాలు లేని మరియు క్రిమిసంహర మందులు లేని పొగాకును ఉత్పత్తి చేయాలని సూచించారు. తద్వార అంతర్జాతీయ పొగాకు మార్కెట్టులో భారతీయ పొగాకు బ్రాండ్ విలువ రెట్టింపవుతుందని, నాణ్యమైన పొగాకుకు బారులు కడతారని తెలిపారు. అంతర్జాతీయ కొనుగోలుదారులు మార్కెట్టులో పొగాకు అమేటప్పుడు కొనుగోలు దారుడు బేలుకట్టు రూపానికి ఆకర్షింపబడతాడని అందుచేత సరి అయిన గ్రేడింగ్ తో చక్కని బేలు రూపాన్ని తయారు చేసుకుంటే రోజు మార్కెట్టులో సరసమయిన ధర పొందవచ్చని తెలియజేశారు. భారతీయ వ్యవసాయం ఋతుపవనాల మీద జూదం వంటివని వర్షాలు ప్రభావం మెండుగా పొగాకు పంటపై పడుతుందని తెలియజేశారు. కాని రైతులు తమ చేతిలో ఉన్న ఉత్తమయాజమాన్య పద్ధతుల ద్వారా నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేయగలిగితే వేలంలో మంచి ధర ఆశించవచ్చని సూచించారు.

**ఉత్తమ యాజమాన్య పద్ధతులు :** ఎండాకాలం భూమిని లోతుగా దున్నడం.. పచ్చిరొట్ట పంటలు వేసుకోవడం. పశువుల ఎరువులు వేయడం.. నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవడం, ట్రే నర్సరీ నారునే నాటుకోవడం. ఎరపంటలు, లింగాకర్షక బుట్టలు, పసుపురంగు జిగురు అట్టలు వాడుకోవడం. బంతి మొక్కలు నాటుకోవడం. తద్వారా పురుగు ఉధృతిని గమనించి శాస్త్రవేత్తల సలహాలు సూచన పాటించి చీడ పీడలను నివారించడం మోతాదుకు మించి పురుగుమందులు వాడకుండా ఉండటం.. పంటకు వచ్చిన ఆకులను మాత్రమే రెలచడం, నేలపై పట్టలు పరిచి దాని మీద మాత్రమే రెలచిన ఆకులను ఉంచడం., బ్యారను గోడలకు పగుళు లేకుండా చూడటం సరి అయిన పరిమాణంలో, కర్రలను లోడు చేయటం, బ్యారన్ లో ఉష్ణోగ్రత సరి సమానంగా అన్ని వైపులా ప్రసరించేలా చూడటం., గ్రేడింగు సరిగ్గా చేయటం బేట్లు చక్కగా కట్టుకోవటం. భారత దేశంలో పొగాకు మీద ప్రత్యక్షం మరియు పరోక్షంగా కొన్ని లక్షల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని అత్యంత పోటీ ప్రపంచంలో భారతీయ పొగాకు స్థాయిని తగ్గకుండా బ్రాండ్ విలువ కాపాడుకుంటే పొగాకు ఆధారిత కుటుంబాలు పదికాలాల పాటు సంతోషంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొగకెతర పదార్థాలు తీసి వేయాలని దానికోసం తారు బల్లలు, ఎన్‌టీఆర్‌ఎం బుట్టలు పంపిణీ చేయడం జరిగింది. అంతేగాక లింగకర్షక బుట్టలు, జిగురు అట్టలు , పీపీఈ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. అంతేగాక పొగాకు రైతులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ శివ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా పొగాకు వ్యవసాయంలో నిష్ణాతుడైన అలా తన జీవితకాల పొగాకు సాగులో నేర్చుకున్న మెళకువలు నూతన సాగుపద్ధతులు ఎదుర్కున్న ఒడిదుడుకులు తోటి, యువ రైతులకు వివరించిన ఎడల తోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పొగాకు రైతు సోదరులందరు ఒక కుటుంబంగా ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించి నాణ్యయమైన పొగాకు ఉత్పత్తి చేయమని సూచించారు. ఈ కార్యక్రమంలో బోర్డు సిబ్బంది, ఐటీసీ మేనేజర్ వేంకటేశ్వరరావు, జీపీఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 28)

ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు లాస్య హోటల్లో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కాకతీయ విద్యా ట్రస్ట్, విజయవాడ కమ్మవారి సేవా సంఘం ప్రతి నిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ హైదరాబాద్ కాకతీయ విద్యా ట్రస్ట్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా పెనమలూరు, గుంటూరు జిల్లా కోటప్పకొండ తదితర ప్రాంతాల్లో బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేసి ఎంతోమంది పేద విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు నిర్వహించటం గొప్ప కార్యక్రమం అన్నారు. ప్రకాశం జిల్లాలో కూడా బాలికల హాస్టల్ పెట్టే అవకాశం ఉందని అన్నారు. కాకతీయ విద్య ట్రస్ట్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ మాట్లాడుతూ కమ్మ కమ్యూనిటీలోని పేద విద్యార్థులకు తమ హాస్టల్లో ఉచిత విద్యతోపాటు భోజన వసతి హాస్టల్ వసతి సౌకర్యం కల్పిస్తున్నామని, ప్రకాశం జిల్లా నుండి కూడా పేద విద్యార్థులను ఎవరినైనా పంపిస్తే మొత్తం హాస్టల్లో అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం, విజయవాడ కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు డిఆర్ఆర్ఎం స్కూలుకు, ఉలిచి హైస్కూల్‌కు పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు టెన్త్ క్లాస్ స్టడీ మెటీరియల్ తో పాటు ఒంగోలు చైతన్య కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న పేద విద్యార్థినికి 20వేల రూపాయల ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దప్పలపూడి జగదీష్ గుమ్మడి రాధాకృష్ణ,కనకమెడల శ్రీనివాసరావు, వినుకొండ రాధాకృష్ణమూర్తి, అనుమూరు వీరయ్య, కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు చిడిపోతు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతిరావు, ఉపాధ్యక్షులు అబ్బూరినవీన్ కుమార్, పావులూరి బాపయ్య చౌదరి,గౌరవ సలహాదారులు నాగు బోయిన భాస్కర రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల వెంకటనారాయణ, సభ్యులు పాటిబండ్ల వెంకటేశ్వర్లు, గోగినేని శ్రీను, బొడ్డపాటి వెంకట్, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, అంగరకుర్తి నరసింహం, వేమూరు వెంగయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల నోటిఫికేషన్ జారీ

### నూతన మద్యం పాలసీలో భాగంగా గీత కులాలకు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 28)



నూతన మద్యం పాలసీలో భాగంగా గీత కులాలకు సంబంధించిన మద్యం దుకాణాల నోటిఫికేషన్‌ను జారీ చేసారని మార్కాపురం ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం వెంకట్‌రెడ్డి తెలిపారు. మార్కాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మార్కాపురం మున్సిపాలిటిలో గౌండ్ల కులానికి ఒక మద్యం దుకాణం, మార్కాపురం రూరల్ మండలంలో ఈదిగ కులానికి ఒక మద్యం దుకాణం మొత్తం 2 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి కసరత్తు ప్రారంభం అయ్యిందన్నారు. ప్రకాశం జిల్లాకి సంబంధించిన వ్యక్తులు మాత్రమే ఈ మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకొనుకుటకు అర్హులని, మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో గౌండ్ల కులముకు చెందినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, అలాగే మార్కాపూర్ రూరల్ మండలంలో ఈదిగ కులముకు చెందినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా పెట్టుకోవచ్చని అయితే ఒక్కో దరఖాస్తుకు రూ.2 లక్షలు చొప్పున నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుము చెల్లించాలని వివరించారు. దరఖాస్తుదారులు తమకు సంబంధించిన సబ్ కాస్ట్ సర్టిఫికెట్‌ను సమర్పించవలెనని తెలిపారు.ఈ రెండు మద్యం దుకాణాల దరఖాస్తులు మూడు విధాలుగా సబ్మిట్ చేయవచ్చని ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. పూర్తి ఆన్‌లైన్ విధానంలో డెబిట్,క్రెడిట్ కార్డులతో పాటు నెట్ బ్యాంకింగ్ పేమెంట్ పద్ధతి ద్వారా పూర్తి చేయవచ్చన్నారు. దరఖాస్తు కోసం మెయిల్ ద్వారా వివరాలు నమోదు చేయాలని, సబ్ మిషన్ తదుపరి పేమెంట్ మోడ్ వచ్చినప్పుడు బ్యాంకు కార్డ్సు ద్వారా పని పూర్తి చేయవచ్చన్నారు. హైబ్రిడ్ విధానంలో వివరాలు నింపిన తరువాత సిఎఫ్ఎంఎస్ ద్వారా ఎస్‌బిఐ నుండి చలానా వినియోగించి దరఖాస్తును సబ్మిట్ చేయాలన్నారు. మూడో పద్దతిలో డీడీ తీసుకుని నేరుగా రాష్టంలోని ఎక్సైజ్ స్టేషన్‌కు వచ్చి అప్లికేషన్ పొందవచ్చని తెలిపారు. డీడీ నంబర్ ఆధారంగా ఎక్సైజ్ అధికారులు వెరి ఫై చేసిన తదుపరి వారి రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించామని, ఫిబ్రవరి 5 సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఫిబ్రవరి 7న లాటరీ తీసి లైసెన్స్‌లు ఇస్తామని తెలిపారు.

## ఉప్పలదిన్నెలో పశు వైద్య శిబిరం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 28)

మండలంలోని ఉప్పలదిన్నె గ్రామంలో మంగళవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి పశువైద్య అధికారి పి .కోటేశ్వరరావు పాల్గొని గొర్రెలకు ,మేకలకు, దూడలకు నిట్ట నివారణ మందులు తాగించారు .అనంతరం గేదెలకు, ఆవులకు సుడి పరీక్షలు ,గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించారు. గొర్రెలకు బొబ్బ రాకుండా ముందుగా టీకాలు వేయించుకోవాలని గొర్రె యజమానులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు ఎస్.కె మోబిన, సురేష్, ప్రసాదు, నవనీత్, ఖాదరవల్లి, రైతులు పాల్గొన్నారు.







## వెలుగు వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

### రెండో రోజు కొనసాగిన ధర్నా






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 28)

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏపీ వెలుగు యానిమేటర్ ఉద్యోగుల సంఘం సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు డిఆర్ డిఏ పిడి ఆఫీసు వద్ద ధర్నా చేపట్టడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి విఓఏ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి మహేష్ మాట్లాడుతూ విఓఏ లకు 6 మాసాల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తొలగించిన విఓఏ లను వెంటనే విధుల్లో కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ విధానాల ఫలితంగా సెర్ఫ్ అధికారులు విఓఏ లమీద హుకుం జారీచేస్తున్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ వివోఏలు తొలగించిన వారు కోర్టుకు వెళితే అధికారులు ఎలాంటి జోక్యం చేసుకోరాదు అని కోర్టు ఆర్డర్ ఉంటే దానిని బుట్ట దాఖలు చేస్తున్నారు. ఒక్కొక్క విఓఏ కాళ్ళు అరిగేలా కలెక్టరేట్ వద్దకు వచ్చి కలెక్టర్ ను కలిశారు.అయినను ఫలితం దక్కలేదు .కార్యక్రమాలకు వస్తుంటే బెదిరింపులు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో పోరాటం తప్ప వేరే మార్గం లేదని శ్రీనివాసులు విఓఏ లకు పిలుపు నిచ్చారు. కాలపరిమితి సెర్క్యులర్ మెడ మీద కత్తిలాగా ఉందని వెంటనే రద్దు చేయాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గ్రామ సమైక్య సంఘాలను మెర్జ్ కలపటం లాంటి పనులు సెర్ఫ్ అధికారులు ఆపాలని ఉపాధి దెబ్బతీస్తుంది. ఇది మానవ వనరులకు విఘాతం కలిగించుతుంది. ఎక్కువ సంఘాలు ఉన్న వివోఏల నుండి తక్కువ సంఘాలు ఉన్న విఓఏలకు సర్దుబాటు చేయాలని , ఎటువంటి రాజకీయం ఉండకూడదు అని కోరుతున్నాం. ఇప్పటివరకు 15 సంఘాల లోపు ఉన్న విఓఏ లకు వేతనాలు చెల్లించబడలేదు. ఉపాధి కోల్పోయిన ప్రతి ఉద్యోగికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి. జెండరు , వయసు , చదువు పేరుతో తొలగింపులు ఆపాలి. గ్రామ సమైక్య సంఘంలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారు వేతనాలు లేకపోయినా గ్రామ సంఘాలు ఇచ్చే కొద్దిపాటి పారితోష్కుని జీవనం సాగించారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని గ్రామ సంఘాల్లో చర్చించి పొదుపుసభ్యలందరికీ ఆ పథకాలు అందేలాగా కృషి చేస్తున్నారు. పొదుపు సంఘాల నిర్వహణకు పుస్తకాలు నిర్వహణకు మహిళ అభివృద్ధికి స్వావలంభనకు కృషి చేస్తున్నారు పొదుపు సంఘాల మహిళలను చైతన్య పరిచి సంఘాలను అభివృద్ధిపరిచి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూడడంలో పాటు పొదుపు సంఘాల మహిళల్లో ఒకరిగా మారిన వివోఏ సేవలను ప్రభుత్వం గుర్తించి పదివేల రూపాయలు వవేతనం చెల్లింపు కోసం జీవో విడుదల చేయడం జరిగింది. 2019 డిసెంబర్లో రాష్ట్ర ప్రభుత్వం వివోఏల కాలపరిమితి సర్క్యులర్ జారీ చేశారు. 2022 డిసెంబర్ నాటిక అందరూ తొలగిపోవాలని కొత్తవారిని నియమించాలని చెప్పారు. ఇంతటి ప్రమాదకరమైన కాలపరిమితి సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని నిరసన కార్యక్రమంలో శ్రీనివాసులు తెలిపారు. అన్ని రకాల బకాయిలు చెల్లించాలి లోకో యాప్ వర్కు కోసం ఫైవ్ జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలి, వాలంటరీ ఐడితో పని చేయించరాదని, వివోఏ ఐడి ద్వారా మాత్రమే పనిచేయించాలన్నారు. ఉపాధి కోల్పోయిన వారికి నష్ట పరిహారం ఇవ్వాలని, మహిళా మార్ట్‌లకు సరుకులు కొనుగోలుకై టార్గెట్ ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, వేతనాలు చెల్లింపు చెక్కు లపై సీసీ, ఏపీఎం తొలగించిన వారిని విధులకు తీసుకోవాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, బెహర నా, ఫ్లోరా, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పిడి ఆఫీసు ఏఓకు అర్జీ అందజేశారు.

## గాదె శ్రీనివాసులనాయుడుకి ఆపస్ మద్దతు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 28)

రాష్ట్రంలో జరగబోయే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఏపీయుఎస్ నేడు విశాఖపట్నంలో జరిగిన ప్రాంతీయ సమావేశంలో గాదె శ్రీనివాసులనాయుడుకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట అధ్యక్షుడు యస్ బాలాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివి సత్యనారాయణ, సంఘటన కార్యదర్శి సిహెచ్ శ్రావణకుమార్, పీఆర్టీయూ బాధ్యులు మిట్టా కృష్ణయ్య, గోపినాథ్‌లు మాజీ శాసనమండలి సభ్యులు వి మాధవ్ పాల్గొన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, పాడేరు జిల్లాల ఏపీయుఎస్ కార్యకర్తలు గాదె శ్రీనివాసులు నాయుడు గెలుపుకు కృషి చేయవలసిందిగా కోరుతూ ఉపాధ్యాయులందరూ వారి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసేలా చైతన్యపరచాలని విజ్ఞప్తి చేశారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 28)

మండలంలోని మహమ్మదాపురం పదో తరగతి స్కూల్ పిల్లలకు స్టడీ మెటీరియల్ పంపిణి చేశారు చిట్టాల విజయభాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కంటి శ్రీను వాసుల రెడ్డి, ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు యాతం శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులు, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేశాపోగు గురుప్రసాద్, ఎంపీటీసీ నారాయణ స్వామి, రాజు, సర్పంచ్ అధ్యక్షసంఘం మధుసూదన్ రెడ్డీ, వైస్ ఎంపీపీ కొదమల బెంజిమన్, బీసీ సెల్ అధ్యక్షులు మద్ది తిరుపతయ్య, రైతు సంఘం అధ్యక్షులు సాంబిరెడ్డి, సర్పంచ్ పల్లపోలు శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ కత్తి రాజారావు, వైస్ సర్పంచ్ యరవ వెంకట రెడ్డీ , స్నేహ వెంకటేశ్వర రెడ్డీ, మరెళ్ల వెంకటేశ్వర్లరెడ్డీ, దేవి రెడ్డీ వెంకటస్వామిరెడ్డి, మాజీ సీవో అఫ్షన్ మౌలాలి, గుంటక రమణరెడ్డీ, కేతిబోయిన వెంకట కాశయ్య, కోటపాటి మోహన్ రెడ్డీ, వేశాపోగు సుందర్, భూతపాటి సురేష్, పోలిసర్ల యిర్మీయా, కొండారెడ్డి పల్లి నారాయణ, డ్రైవర్ రామయ్య, జి.తిరుపతయ్య పాల్గొన్నారు.

## మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 28)

యర్రగొండపాలెం మండలంలోని వాదంపల్లి, అమ్మానుగుడిపాడు గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆ రెండు గ్రామాల్లో సాగులో ఉన్న మినుము, కంది పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కెవి శేషారెడ్డి మాట్లాడుతూ రబీలో పంటలు వేసిన ప్రతి ఒక్క రైతు ఈ క్రాప్ నందు నమోద్ చేయించుకోవాలని తెలిపారు. అదే విధంగా ఖరీఫ్ లో కంది పంట వేసిన రైతులు మీ గ్రామాల్లో ఉన్న రైతు సేవ సిబ్బంది ద్వారా ఆన్లైన్లో పేర్లు నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యాల్ మాల్యాద్రి రెడ్డి, వ్యవసాయ సిబ్బంది వివేక్, రంగ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 28) బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కె రాజుపాలెం, ఎల్ రాజుపాలెం, సంగం (కె రాజుపాలెం ) లకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఉలవపాడు ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శ్రీనివాసులు తెలిపారు. సదరు ప్రజలు ఈ విషయాన్ని, గమనించి కరెంటు డిపార్ట్మెంట్‌తో సహకరించగలరని శ్రీనివాసులు కోరారు.

# షాపులను అక్రమంగా తొలగించడాన్ని ఆపాలి

## మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 28)

దామోదరం సంజీవయ్య కూరగాయల మార్కెట్లో మున్సిపల్ నగరపాలక సంస్థ షాపులను అక్రమంగా తొలగించడాన్ని ఆపాలని మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి నగరపాలక సంస్థ అధికారులు, 50 మంది సిబ్బంది పోలీస్ వారు మూకుమ్మడిగా మార్కెట్ మీద పడి చిరు వ్యాపారుల మీద దౌర్జన్యం చేశారు .చిన్న చిన్న గుడారాలేసుకుంటే వాటన్నిటిని కూడా తొలగించేశారు.పచ్చి సరుకు తెచ్చుకున్నాము నష్టపోతాము కొంత సమయం ఇవ్వండి మేము సర్దుకుంటాం అని చెప్పినా కనికరం లేకుండా దుర్మార్గంగా వాళ్ళ షాపులు అన్నిటిని కూడా తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న కూడా తొలగించేశారు.సరుకుని చిందరవందర చేశారు. పేదల పట్ల చిరు వ్యాపారుల పట్ల నగరపాలకు సంస్థ ఇటువంటి దుర్మార్గంగా వివరించడం అన్యాయం అని అన్నారు.ప్రజలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు .ఎంత మొరపెట్టుకున్నా వినలేపద్యంలో చిరు వ్యాపారులందరూ కలిసి ట్రంక్ రోడ్డు మీదగా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్నారు . అనంతరం కలెక్టరేట్ ను ముట్టడించారు. ఈ సందర్భంగా సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు ,పట్టణ పౌర సంఘాల సమాఖ్య నగర నాయకులు జీ రమేష్, తంబి శ్రీనివాసులు మార్కెట్ కమిటీ నాయకులు పాల్గొని మాట్లాడారు. 16 సంవత్సరాల క్రితం పాత మార్కెట్ లో ఉన్న వ్యాపారస్తులను ఇక్కడికి తరలించారు. షాపులు వేలం పద్ధతిలో వ్యాపారులకు ఇచ్చారు. గత నాలుగు సంవత్సరాల క్రితం కరోనా వలన వ్యాపారాలు సక్రమంగా లేక అద్దె లు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు .ఈ నేపథ్యంలో నగరపాలకు సంస్థ ఎటువంటి కనీక%శీ% లేకుండా ధర్మ వడ్డీ పేరుతో ధర్మ వడ్డీ, చక్రవడ్డీ పేరుతో లక్షల రూపాయలు వడ్డీలు వసూలు చేస్తున్నారు .ఒక వ్యాపారస్తుడికి మూడు లక్షల 90 వేల రూపాయలు షాపు అద్దె ఉంటే దానికి ఆరు లక్షల రూపాయలు వడ్డీ వేశారు వెరాస 10 లక్షల రూపాయలు కట్టమని చెప్పి ఒత్తిడి చేస్తున్నారు.. ఈ విధంగా వ్యాపారస్తులు అధిక వడ్డీలు చెల్లించలేక అద్దె బకాయిలు చెల్లించలేక అప్పులు పాలయ్యి వ్యాపారాలు వదులుకునే పరిస్థితి ఉన్నది. కాబట్టి వడ్డీలు రద్దు చేయండి. డిమాండ్ చేశారు అలాగే షాపులు తీసుకున్నటువంటి వాళ్ళు అతను చనిపోతే తన కుమారులు తన పిల్లలు ఎవరో ఒకరు వచ్చి వ్యాపారం చేసుకుంటున్నారు. కానీ దాని రద్దు చేసి షాపులకు తాళాలు వేసి మరల వేలం పడేస్తున్నారు. ఆ షాపులను వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలి వారి కొనసాగించుకునే విధంగా చేయాలి.అలాగే ఇప్పుడు చిరు వ్యాపారులు అనేకమంది ఉన్నారు .ఉదయాన్నే మూడు గంటలకల్లా వచ్చి ఆకుకూరలు కూరగాయలు హెూల్సేల్ షాప్ వాళ్ళ దగ్గర కొనుక్కొని రోడ్డు మీద పెట్టేసి వ్యాపారులు చేసుకుంటున్నారు. వాడికి ఎటువంటి స్థలం కేటాయించలేదు. ఈ రోజు వాళ్లు కూడా ఇబ్బందులు పడుతున్నారు .కాబట్టి వాళ్ళ సొంత డబ్బులతో వ్యాపారం చేసుకుంటున్నటువంటి వ్యాపారం చేసుకుంటూ పేదల ప్రజలకు సేవలు అందిస్తున్నటువంటి చిరు వ్యాపారులు పట్ల ఇటువంటి దౌర్జన్యంగా వ్యవహరించడం అన్యాయం. వాళ్ళు అన్నారు. కాబట్టి తక్షణమే జిల్లా అధికారులు ఈ సమస్యను పరిష్కారం చేసి వాళ్ళ ఉపాధి దెబ్బ తినకుండా న్యాయం చేయాలి డిమాండ్ చేశారు. వ్యాపారానికి అనుకూలంగా లేనటువంటి స్థలంలో సక్రమంగా వ్యాపారాలు జరగడం లేదు అందువల్లనే హద్దులు చెల్లించలేకపోతున్నాము మాకు కొంత సమయం ఇచ్చి వడ్డీల రద్దు చేస్తే మొత్తం మొత్తం చెల్లిస్తామని అన్నారు. అంతరం డిఆర్ఓ గారికి మెమోరాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరంర్యాలీగా ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు గారిని కలిసి మెమోరాండం ఇవ్వటం జరిగింది. రెండు రోజుల్లో సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని చెప్పి హామీ ఇచ్చారు. అయితే ఈ రెండు రోజులు పాటు యథావిధి స్థితిని కొనసాగించమని స్థానిక వ్యాపారులు కోరారు. ఆయన చట్టప్రకార వెళ్తామని చెప్పడంతో నిరాశ చెంది వెనక్కి వెళ్లారు .ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు జోక్యం చేసుకొని చిరు వ్యాపారుల మీద ఇటువంటి కక్ష సాధింపు చర్యలు విడనాడాలని గత పద్ధతి ప్రకారం వ్యాపారాలు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరరు. మార్కెట్ కమిటీ నాయకులు సునీలు, సురేష్ ,సుబ్బారెడ్డి, రామయ్య, బి. శ్రీను, బి.కోటిలింగారెడ్డి ,వెంకటేశ్వరమ్మ ,తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించడం మానేస్తే ప్రజల హక్కులు కోల్పోతారు

### ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణలో జనసేన నాయకులు గునుకుల కిషోర్




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 28)

జనవరి 31, ఫిబ్రవరి 1, 2025 రెండు రోజులు విశాఖపట్నంలో ఏవీఎస్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో కార్యక్రమాల పోస్టర్‌ను జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుగులతో జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. విద్యార్థి సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు,జనసేన పార్టీ అన్నా ఎంతో ఇష్టం అని, ఈ కార్యక్రమాల పోస్టర్‌ను మీ చేతులుగా మీదుగా జరగడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. అనంతరం కిషోర్ మాట్లాడుతూ ప్రశ్నించడం మానేస్తే ప్రజల హక్కులు కోల్పోతారు. ప్రాథమిక హక్కులతో పాటుగా సమాజంలో మన నిర్వర్తించవలసిన భాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అందరికీ న్యాయం జరిగే విధంగా పోరాడుతున్న జనసేన పార్టీ మంచి పనులకు మద్దతుగా ఉంటుందని, విద్యార్థి దశలో నాయకత్వ లక్షణాలు మంచి పనులకు ఉపయోగిస్తే వృద్ధి లోకి వస్తారని తెలిపారు. ప్రశ్న అడిగేవాడు ఐదు నిమిషాలు మూర్ఖుడు. ప్రశ్న అడగనివాడు ఎప్పటికీ మూర్ఖుడే అని మేధావుల మాట అని అన్నారు.

# చిల్డ్రన్స్ హెూంలోకి పిల్లలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 28)

జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా బాలల సంరక్షణ విభాగం డీసీపీవో బి.సురేష్ జిల్లాలో పిల్లలతో బిక్షాటన చేసే వారి పైన స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం కోసం బి.సురేష్ అధ్యక్షతన జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్, వీఆర్సీ సెంటర్, ఆత్మకూరు బస్టాండ్, గాంధీబొమ్మ కూడళ్ళలో డ్రైవ్ చేసి 8 మంది పిల్లలతో బిక్షాటన చేసే వారిని గుర్తించి వారిపైన జేజే యాక్ట్ 2015 సెక్షన్ 76 కింద లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరం జైలు శిక్ష ప్రభుత్వం నుండి చర్యలు తప్పవని వారికి హెచ్చరించారు. అదేవిధంగా తల్లిదండ్రులకు చెప్పి ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని తల్లిదండ్రులకు తెలియజేసి చైల్డ్ వేల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆర్డర్స్ ద్వారా పిల్లల్ని చిల్డ్రన్స్ హెూంలో చేర్పించడం జరిగింది.ఈ పిల్లలకు ఆధార్ కార్డ్ లు చేపించి అర్హులు అయినా పిల్లలకి స్పాన్సర్‌షిప్ పథకం ద్వారా నెలకు 4000అందజేస్తము అని డీసీపీవో బి. సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాంటి హుమన్ ట్రాఫికింగ్ ఎస్సై శ్రీహరి, సిబ్బంది రాంబాబు, సతీష్, డీసీపీయు సిబ్బంది సుమలత, సుజాత,పావని, జ్యోతి, శైల, సుమ పాల్గొన్నారు.

# మంత్రి ఆనం పర్యటన వివరాలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 28)

రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ నెల 29వ తేదీన కోటప్పకొండ నుంచి నెల్లూరు చేరుకుని రాత్రి బస చేస్తారు. ఈ నెల 30వ తేదీ నెల్లూరులో స్థానిక కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారు. ఈనెల 31వ తేదీన జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్‌తో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పార్టీ సమావేశంలో పాల్గొంటారు.

# అభాసుపాలైన ఆనం నవ్వుకుంటున్న నెల్లూరు రూరల్ ప్రజలు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 28)

గత 5 సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సేవలందించి గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎన్నికలు చేసిన వీరప్పరెడ్డి నారాయణరెడ్డి సొంత కుమారుడిని సోమవారం సిగ్గు ఎగ్గ లేకుండా నవ్విపోదురు నాకెందుకు సిగ్గు అనే రీతిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. దానికి తెలుగుదేశం పార్టీకి భారీ షాక్ అంటూ సొంత భజన చేసుకుంటూ ఆనం విజయ్ కుమార్‌రెడ్డి అభాసుపాలయ్యాడని 30, 31, 32 డివిజన్‌ల క్లస్టర్ ఇన్‌ఛార్జి మన్నెపల్లి రఘు అన్నారు. ఆనం విజయ్ కుమార్‌రెడ్డి అభాసుపాలు అవ్వడం ఇదేమి మొదటిసారి కాదని, జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలలో కొత్తూరు సెంటర్లో నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం అదే వీరప్పరెడ్డి నారాయణరెడ్డి కొడుకుని వైసీపీ కండువా కప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉండే నాయకులే ర్యాలీ చేసి ఆ ర్యాలీలో పాత నాయకుల చేత జేజేలు కొట్టించుకొని ఆనం విజయకుమార్‌రెడ్డి నవ్వులపాలయ్యాడని ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికే "మన ఊరు -మన ఎమ్మెల్యే" కార్యక్రమం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 28)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని 7,8వ వార్డులలో "మన ఊరు- మన ఎమ్మెల్యే" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో కలియ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యంగా 7,8 వార్డులలో అర్హులకు వితంతు పెన్షన్లు రావడం లేదని కొందరు తన దృష్టికి తీసుకు వచ్చారని త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. సాగర్ నీటి పైప్ లైన్లు లీకేజీలు అధికంగా ఉన్నాయని తన దృష్టికి మహిళలు తీసుకువచ్చారన్నారు.అక్కడక్కడ మురుగు కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయిఅని అన్నారు. అక్కడక్కడ రోడ్లు అసంపూర్ణంగా ఉన్నాయి అన్నారు.ఈ సమస్యలను రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామని అధికారులు తక్షణమే స్పందించి రెండు మూడు రోజుల్లో ఈ సమస్య పరిష్కరించాలని అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలు కొత్త పెన్షన్లకు కొత్త రేషన్ కార్డులు కావాలని శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ కొందరు రేషన్ కార్డులు కొత్తవి కావాలని కోరారని, కొత్త పెన్షన్లు కోసం తన దృష్టికి తీసుకువచ్చారు అని, కొన్నిచోట్ల కరెంటు పోల్స్ పాడయ్యాయి తన దృష్టికి తెచ్చారు అని, వాటర్ లీకేజ్ సమస్య ఉన్నదని కొందరు తన దృష్టికి తెచ్చారని, వీటన్నిటిని ఒక నెలలోపే పరిష్కారం చూపిస్తానని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం తప్పిదాల వల్ల 65% ప్రజలకు మాత్రమే సాగర్ నీరు అందుతుందని, దాన్ని కూడా త్వరలోనే కొత్త టెండర్లు పిలిచి ప్రతి కుటుంబానికి సాగర్ నీరు అందేటట్లు చేస్తానని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గీత కులాలకు మద్యం దుకాణాల గురించి వివరించిన ఎక్సైజ్ సీఐ



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 28)

కంభం పరిధిలోని ఎక్సైజ్ శాఖ గీత కులాలకు మద్యం దుకాణాల కేటాయింపు గురించి ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. కంభం ఎక్సైజ్ అండ్ ప్రొబిషన్ ఇన్స్పెక్టర్. ఈ సందర్భంగా స్టేషన్‌కు సంబంధించిన వివరాలను తెలిపారు. కంభం పరిధిలో రెండు మద్యం దుకాణాలు గీత కులాలకు కేటాయించడం జరిగినదని బేస్తవారిపేట మండలం (గౌడ్- లైసెన్స్ ఫీజు 32.5 లక్షలు) అర్ధవీడు మండలం (గౌడ - లైసెన్స్ ఫీజు 27.5 లక్షలు). ప్రభుత్వ నిబంధనల మేరకు వారు షాపులకు టెండర్లు వేయవచ్చని అయితే ఏ షాపు కోసం ఏ ప్రాంతం వారు టెండర్లు వెస్తున్నారు. దానికి ఓ నెంబరు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు దరఖాస్తు రుసుము 2 లక్షలు అన్ లైన్ ద్వారా బ్యాంకుల నుంచి డి డి ల రూపంలో చెల్లించవలెనని తెలియజేశారు. గౌడ కులానికి చెందిన ఒక జిల్లాకు చెందిన వ్యక్తి ఆ జిల్లాలోనే అప్లికేషన్ వేయవలెను మరొక జిల్లాలో అప్లికేషన్ వేయడం కుదరదు. ఒక వ్యక్తికి లాటరీలో ఒకటికంటే ఎక్కువ వచ్చినట్లయితే సదరు వ్యక్తికి ఒక షాపును మాత్రమే కేటాయించడం జరుగుతుందని ఈ నగదు పూర్తిగా నాన్ రిఫండబుల్ నగదని దరఖాస్తు దారులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ టెండర్లు పూర్తి పారదర్శకంగా ఉంటాయని వేసిన టెండర్లు ప్రకాశం జిల్లా కలెక్టర్ సమక్షంలో తెరవబడతాయని వాటి కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నామని తెలియజేశారు. ప్రభుత్వ విధి విధానాలపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని దీని ప్రకారం షాపులను కేటాయింపు చేస్తామని తెలిపారు. అప్లికేషన్ యొక్క చివరి తేదీ.05-02-2025, లాటరీ నిర్వహించే తేదీ 07-02-2025. పూర్తి వివరాలు గెజిట్ నోటిఫికేషన్‌లో ఉన్నాయని తెలియజేశారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎక్సైజ్ స్టేషన్ కంభం సందర్శించి నివృత్తి చేసుకోవాలని కంభం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ కొండారెడ్డి (9440902508)తెలిపారు.

# బాధిత ఎరుకల గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలి

## ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 28)

దొనకొండ మండలం రుద్రసముద్రం గ్రామానికి చెందిన ఎస్టీ ఎరుకల తెగకు చెందిన మాట వెంకటేశ్వర్లు కుటుంబంపై జరిగిన దాడికి నిరసనగా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనారిటీ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాధిత ఎరుకల గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రుద్రసముద్రం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మాట వెంకటేశ్వర్లు ఆటోలో కమ్మ కు లానికి చెందిన దుర్గంపూడి చంద్రిక అనే వివాహిత మాట ఆంజనేయులు ఆటోలో వెళ్లి సెల్ ఫోన్ కొనుగోలు చేసిందని, భర్త మల్లికార్జున్ అనుమానంతో అడుగగా ఆమె మాట వెంకటేశ్వర్లు కొనిచ్చాడని చెప్పడంతో చంద్రిక భర్త మల్లికార్జున్ వారి బంధువులు చంద్రిక భర్త మాట వెంకటేశులు ఇంటిపై దాడి చేసి మాట వెంకటేశ్వర్లు భార్య శివమ్మ ను విచక్షణారహితంగా కొట్టి వివస్త్రను చేసి దుర్మార్గంగా దుర్భాషలాడారని చెప్పారు. ఇదే కాకుండా మాటా వెంకటేశ్వర్ల పై మల్లికార్జున్ భార్య చంద్రికతో కేసు పెట్టించారని ఇది దుర్మార్గమైని చర్య అని



ప్రజాసంఘాల నాయకులు అన్నారు. దాడి చేసిన చంద్రిక భర్త మల్లికార్జున్, ఏగినాటి అల్లూరయ్య, పూడి గురవమ్మ మొత్తం 18 మందిపై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ నాయకులు చావలి సుధాకర్, ప్రజాసంఘాల నాయకులు పి.సత్యనారాయణ, జై ఆంజనేయులు ,మాదిగ దొడ్డ శ్రీనివాసరావు, భీమవరం సుబ్బారావు ,ఎన్నిక శ్రీనివాసరావు ,గూడూరు మస్త్రానావు యానాది సంఘం మహాకూటమి రాష్ట్ర నాయకులు పాలడుగు రమేష్ , డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు తాటిపర్తి వెంకటేశ్వర్లు, గుంటూరు మస్తాన్‌రావు, తదితరులు

# సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 28)

ఇకపై సచివాలయాల ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని, ప్రతి ఒక్కరూ విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సచివాలయ సిబ్బందికి సూచించారు. సచివాలయాల ఆకస్మిక తనిఖీకి ఎమ్మెల్యే సోమిరెడ్డి శ్రీకారం చుట్టారు. తొలుత వెంకటాచలం మండలం సర్వేపల్లిలోని గ్రామ సచివాలయం తనిఖీ చేపడుతున్నట్లు తెలిపారు. ఉద్యోగుల్లో కొందరు మాత్రమే ఉండటం, అటెండెన్స్ రిజిస్టర్‌లోనూ ఏఎన్ఎం తప్పి మిగిలిన వారెవరూ సంతకాలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. సచివాలయ వ్యవస్థ వచ్చి ఐదేళ్లవుతుంటే 11 మంది ఉద్యోగులు ఉండి కూడా గిరిజనులకు కనీసం ఆధార్ కార్డు ఎందుకు ఇప్పించలేకపోయారని ప్రశ్నించారు. ఆధార్ కార్డులు లేకపోవడంతో పేదలు అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విధినిర్వహణలో ఎవరూ నిర్లక్ష్యంగా ఉండకుండా ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఇకపై సచివాలయాల ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని, ప్రతి ఒక్కరూ విధులు సక్రమంగా నిర్వర్తించాలని హితవు పలికారు. పేదల కోసం పనిచేసే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయ ఉద్యోగుల పనితీరుపై జిల్లా ఉన్నతాధికారులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సోమిరెడ్డి సూచించారు. అనంతరం ఇస్కపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించి వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఈఐఎల్(సెంబ్ కార్ప్) కంపెనీ సీఎస్ఆర్ నిధులతో త్వరలోనే పి.హెచ్.సీలకు ఆర్వో వాటర్ ప్లాంట్లు, వాటర్ డిస్పెన్సరీలు, ఇతర పరికరాలు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి వెల్లడించారు.







షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 28)

పెద్దారవీడు మండలంలో మండల వ్యవసాయ అధికారిని కె బుజ్జి బాయి ఆధ్వర్యంలో పెద్దారవీడు, పుచ్చకాయలపల్లి రైతు సేవా కేంద్రం, రైతు పొలాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొగకు ,మిరప పంటను సందర్శించడం జరిగింది. అదేవిధంగా మిరప పంటలను సందర్శించి మిరపలో ఎక్కువగా పూత పురుగు ( మిడ్జ్ ఈగ) , కాయ తొలిచు పురుగులను గమనించడం జరిగింది.

**పూత పురుగు (మీడ్జి ఈగ):** ఈ పురుగు ఆశించిన మొక్కలు కాయలు ముడుచుకొని పోయి పూర్తిగా అభివృద్ధి చెందకుండా వంకరగా మారుతాయి. తల్లి పురుగు దోమ వలే ఉండి పసుపు గోధుమ రంగులో ఉంటాయి. ఈ పురుగు నివారణకు వేప నూనె 15,00 పీపీఎం , 3ఎంఎల్ లేక ప్రిప్రోనిల్ 2ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కాయ తోలుచు పురుగులు:** ఈ పురుగు నివారణకు బంతి, ఆముదం మొక్కలను ఎర్ర పంటగా వేయాలి. లద్దె పురుగు నివారణకు ఐదు కిలోల తవుడు, 500 గ్రాముల కర్బరిల్, 500 గ్రాముల బెల్లంతో తగినంత నీటిని కలిపి చిన్న చిన్న ఉండలు చేసి చేలల్లో సమానంగా చలితే నెలలలో దాగివున్న పురుగు రాత్రులందు బయటకు వచ్చి తినటం వలన చనిపోతాయి. స్పైనోసాడ్ 0.25 ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించవచ్చని చెప్పారు. అదే విధంగా కాకర పంటలో ప్యూజెరియం వేరు కుళ్ళు తెగుళ్లు గమనించడం జరిగింది ఈ తెగుళ్లను ఎండు తెగులు అని కూడా అంటారు తెగులు సోకిన తీగలు వడలిపోయి అకస్మాత్తుగా ఎండిపోతాయి. ఆకులు వాడిపోతాయి. ఈ శిలింద్రం భూమిలో ఉండి వ్యాప్తిస్తుంది. ఈ తెగులు నివారణకు బోర్డు మిశ్రమము 1% లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి 3 గ్రాములు చొప్పున కలిపిన ద్రవణాన్ని మొక్క మొదలు చుట్టూ నేల తడిచేలా పది రోజుల్లో వ్యవధిలో రెండు నుంచి మూడుసార్లు పోయాలి. ఈ శిలింద్రం భూమిలో ఉంటుంది కనుక పంట మార్పిడి చేయాలి. ఆఖరి దిక్కులో వేపపిండి 850 కిలోలు ఒక ఎకరాకు వేసి కలదున్నాలి. అంటే వేసిన తర్వాత పై కోటర్ మా వీరిడి కల్చర్ను పశువుల ఎరువులో అభివృద్ధి చేసి భూమిలో పాదుల దగ్గర వేయాలని తెలిపారు.అదేవిధంగా అక్కడున్న గ్రామ వ్యవసాయ సహాయలుకులకి ప్రతి ఒక రైతుకి ఈ పంట కచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు. ఈ పంట నమోదు చేసుకోవడానికి రైతులు కచ్చితంగా తమ పంట పాస్ బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంక్ డాక్యుమెంట్స్, కౌలు రైతులు అయితే కవులు కార్డు, తీసుకొని రావాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్క రైతు ఈ పంటను నమోదు చేసుకోవాలని గ్రామంలో దండోరి వేపించి చెప్పారు. ఈ పంట అనేది ప్రతి ఒక్క రైతు పొలంలోకి వెళ్లి రైతు ఫోటో దిగి ఆన్లైన్లో చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే ఏ పథకాలకైనా ఈ పంట లో నమోదయి ఉండాలని చెప్పారు. అదేవిధంగా జాతీయ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్- అగ్రి స్టాక్ ప్రాజెక్ట్ పేరిట ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రారంభం ఇచ్చారు ఇది రిజిస్ట్రేషన్ వలన యూనిక్ కోడితో రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి సబ్సిడీలు, రుణాలు, పంటల బీమా వంటి పథకాలను ఈ కోర్టుతో అనుసంధానం చేస్తారు. ఫామర్ రిజిస్ట్రేషన్ యూనిఫైడ్ ల్యాండ్ ఏపీఐ, ఆధార్ బేసిడ్ అతంటికేషన్, పిఎం కిసాన్ వంటి డిజిటల్ అగ్రికల్చర్ అనుసంధానం చేస్తారు. కౌలు రైతులతో పాటు భూమిలేని కూలీలకు సైతం ఆధార్ నంబర్లు ఆధారంగా రిజిస్టర్లో పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఈ ఐడి లను ఉపయోగించి కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంకు లింక్ తో కూడిన ఆర్థిక సేవలు పొందవచ్చు. పంటలనుకు కనీస మద్దతు ధర పొందేందుకు కూడా ఈ ఐడి ఉపయోగిస్తారు. ఈ ఐడి సహాయంతో దేశంలో ఎక్కడ ఉంచేనైనా రైతులు రుణాలు అర్హత, రుణ బకాయిలు, ప్రభుత్వ పథకాలు జమ వంటి వివరాలను క్షణాల్లో తెలుసుకోవచ్చు. ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రాల ద్వారా చేస్తారు. రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ ప్రారంభమవుతుంది. ఈ రిజిస్ట్రేషన్ కోసం రైతు సేవ కేంద్ర సిబ్బంది రిప్లై డేటా ఆధారంగా రైతుల వివరాలను ఫార్మర్ రిజిస్టర్ లో నమోదు చేసి యుసిలు కేటాయిస్తారు. వాటిని తాసిల్దారులు అప్రూవల్ చేస్తారు. రైతులు లేవా నేత్తే అభ్యంతరాలను మండల వ్యవసాయ శాఖ అధికారులు పరిష్కరిస్తారు. జిల్లా, మండలాలు, గ్రామాల వారీగా రైతులు రిజిస్ట్రేషన్ ని చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నీ కె బుజ్జి బాయి గారు, రైతులు పాల్గొన్నారు.

# మహిళను ఢీకొన్న ఆర్టీసీ బస్సు బస్సు టర్నింగ్ తిరిగే క్రమంలో ప్రమాదం

## మహిళకు గాయాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 28)

ఒంగోలు బస్టాండ్ నుండి మదనూరు వెళ్తున్న ఆర్టీసీ పల్లె వెలుగు ఏపీ39జెడ్0209 గల బస్సు ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ వద్ద సాయంత్రం 5.15 గంటల సమయంలో టర్నింగ్ తిరుగుతున్న క్రమంలో అకస్మాత్తుగా మహిళ రోడ్డు దాటుతున్న క్రమంలో ఆ మహిళను ఆర్టిసి బస్సు ఢీకొనడంతో మహిళ కిందపడటంతో మహిళ తలకు గాయం అయింది. కింద పడిన మహిళను హుటాహుటిన ఆటోలో, కండక్టర్ ఒంగోలు రిమ్స్ కి తీసుకు వెళ్లడం జరిగింది. టర్నింగ్ తిరిగే క్రమంలో మహిళ రావడంతో అది గమనించిన బస్సు డ్రైవర్ అప్రమత్తమయ్యి బస్‌ను కంట్రోల్





చేశాడు. టర్నింగ్ పక్కనే బస్టాండ్ ఉండటంతో ప్రయాణికులు అక్కడే ఉండటం జరుగుతుంది, అంతేకాక కలెక్టర్ ఆఫీస్ టర్నింగ్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల వచ్చే వాహనాలు కనపడక రోడ్డు దాటుతున్న క్రమంలో ఇలా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి, కలెక్టర్ బంగ్లా వైపున్న రోడ్డు నుండి వస్తున్న వాహనాలు ఒక్కొక్కసారి స్లో కాకుండా స్పీడ్ గా రావడం కూడా జరగుతుంది.టర్నింగ్‌లో స్పీడ్ బ్రేకర్ వేయాలని, వేస్తేనే వాహనాలు స్లో అవుతాయని , కలెక్టర్ ఆఫీస్ ముందున్న ఆర్టీసీ బస్టాండ్ అక్కడినుండి ముందుకు పెట్టాలని అప్పుడే యాక్సిడెంట్లు జరగకుండా ఉంటాయని ప్రయాణికులు, ప్రజలు తెలుపుతున్నారు.

# మండలంలో పశు ఆరోగ్య శిబిరం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 28)

యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో మంగళవారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ పశు వైద్యాధికారి డాక్టర్ ఉడుముల శివారెడ్డి ఆఆధ్వర్యంలో పాడి పశువులకు చూడి పరీక్షలు నిర్వహించారు. గర్భకోశ వ్యాధులు ఉన్న పశు వులకు చికిత్సలు నిర్వహించారు. ఎదలో ఉన్న పశువులకు కృత్రిమ గర్భధారణ నిర్వహించారు. దూడలకు నట్టల మందులు, పాడి పశువులకు మినిరల్ మిక్చర్ ప్యాకెట్లు అందజేశారు. నట్టల నివారణ మందు అందజేశారు. పది విత్తనపు పొటేళ్లు, మేకపోతుల నుంచి బ్రూసెల్లోసిస్ వ్యాధి నిర్ధారణ కొరకు రక్త నమునాలను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉడుముల శివారెడ్డి మాట్లాడుతూ పాడి రైతులకు పాడి పశువుల యాజమాన్య పద్ధతులు, దూడల పోషణ, కృత్రిమ గర్భధారణ ప్రాముఖ్యత, సెక్స్ సార్టెడ్ సెమెన్ (ఖచ్చితంగా ఆడదుడ పుట్టే విధంగా అభివృద్ధి పరిచిన వీర్య కణాలు) తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మొత్తం 4300 పశువులకు చికిత్సలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది షేక్ షబ్బీర్, నారాయణ, షేక్ ముజీద్, ఎం యల్లారెడ్డి, షేక్ బాజీవలి, వలి తదితరులు పాల్గొన్నారు.




# ట్రాక్టర్, ఆటో డ్రైవర్లు హద్దు మీరితే కఠిన చర్యలే

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 28)



స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఎస్ఐ అనుక్ ద్విచక్ర, ఆటో, ట్రాక్టర్ వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చాడు. పరిమితకు మించి ప్రయాణికులను ఎక్కించుకొని వాహనాలు నడిపినట్లు అయితే వారిపై కఠిన చర్యలు తప్పవని, అలాగే ప్రయాణికులకు, రైతు కూలీలకు తో మాట్లాడుతూ మీ కుటుంబం గురించి కూడా మీరు ఆలోచించి, ఆటోలలో ఎక్కేటప్పుడు సరిపడా ఖాళీ ఉంటే ఎక్కాలని వారికి సూచించారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేకుంటే చర్యలు తప్పని అన్నారు, జనవరి నుంచి ఏప్రిల్ వరకు పొగాకు సాగు ఎక్కువగా ఉంటుంది కాబట్టి ట్రాక్టర్ లు నడిపే డ్రైవర్లు ట్రక్కులలో పరిమితం మించే లోడ్ చేసుకోవాలని అలాగే రాత్రి సమయాలలో కట్టెల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ డ్రైవర్లు ఎదుటి వచ్చే వాహనదారులకు డిప్ కొట్టి వెనక భాగమున లైట్లు అమర్చుకోవాలని వారికి తెలియపరిచారు .ఈ కార్యక్రమంలో ఆటో, ట్రాక్టర్, ద్విచక్ర వాహనం డ్రైవర్లు , ప్రయాణికులు, రైతు కూలీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# అటవీ భూమిని ఆక్రమించిన రైతుల పై కేసు నమోదు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 28)

మండలంలోని చెరుకూరు రెవెన్యూ పరిధిలో ఉన్న తిమ్మపాలెం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు సర్వేనెంబర్ 755/1, 787/1 లో ,భూమిలో పొగాకు, అంతర్ పంటలు వేశారు. ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి లోకాయుక్త కోర్టుకి వేశారు. కోర్టు సాగు చేసిన రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పొన్నలూరు తహసిల్దార్ కు ఆర్డర్ పంపించారు. తహసిల్దార్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కే. అనుక్ కు తెలిపి వారిపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ పుల్లారావు సూచించారు.

# ట్రంక్ రోడ్డుకు మాగుంట పార్వతమ్మ పేరు



(షణ్ముఖ వెలుగు, కావలి, జనవరి 28)

కావలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు దివంగత నేత మాగుంట పార్వతమ్మ కావలి నియోజకవర్గానికి అందించిన సేవలకు ఎప్పటికీ నియోజకవర్గ ప్రజలు గుర్తుంచుకునేల కావలి ట్రంక్ రోడ్ పేరును మాగుంట పార్వతమ్మ పేరు మార్చాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేసిన అభ్యర్థనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించి ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# 11న ఎల్ఐసీ ఏజెంట్ల ఛలో ఢిల్లీ జయప్రదం చేయండి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 28)

ఎల్ఐసిలో నూతనంగా తీసుకొచ్చిన మార్పులను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 11న జరుగుతున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఎఓఐ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఒంగోలులోని యుటిఎఫ్ కార్యాలయంలో ఎల్ఐసిఎఓఐ ఒంగోలు బ్రాంచ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 2024 అక్టోబర్ 1 నుండి ఇన్సూరెన్స్ పాలసీలలో తెచ్చిన మార్పులు కారణంగా ఏజెంట్లు అనేక విధాలుగా నష్టపోతున్నారని అన్నారు. ఈ నష్టాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దశలవారీగా కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. కోటి సంతకాల సేకరణ, పార్లమెంటు సభ్యులకు వినతి పత్రాలు సనర్పణ, అంతిమంగా ఫిబ్రవరి 11న ఛలో ఢిల్లీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఏజెంట్లు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ఐఆర్డిఏఐ ని అడ్డుపెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి సంస్థను దెబ్బతీసి, కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రస్తుత మార్పులు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ కుట్ర పూరిత విధానాలను ఎల్ఐసి ఏజెంట్లు గమనించి తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.బాలచంద్రం, నల్లూరి వెంకట్రావు, డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. వెంకట్రావు, ఒంగోలు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. వెంకటేశ్వర్లు, సిహెచ్ వి. సుబ్బారెడ్డి, నాయకులు ఎం. బసవయ్య, బి. కృష్ణమూర్తి, సిహెచ్. నరసింహారావు, కె రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడమంటూ వైసీపీ నేత బాలకృష్ణారెడ్డి గృహం కూల్చివేత

## - ఇది టిడిపి దౌర్జన్యకాండకు నిదర్శనం - జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పర్వతరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 28)

అక్రమ కట్టడమంటూ వైసీపీ నేత బాలకృష్ణారెడ్డి గృహం కూల్చివేత పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి టిడిపి చేసిన దౌర్జన్యకాండకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. పార్టీ అండగా ఉంటుందని బాలకృష్ణరెడ్డికి భరోసానిచ్చి టీడీపీ నేతలను హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు బాలాజీ నగర్ 15వ డివిజన్ లో మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడం అంటూ బాలకృష్ణారెడ్డి గృహాన్ని కూల్చివేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల పై దాడులు, ధమనకాండ నిర్వహిస్తుందన్నారు. అందుకు పరాకాష్టగా బాలకృష్ణరెడ్డి ఇంటిని దౌర్జన్యంగా కూల్చి వేయడమన్నారు. ఇష్టారీతిలో వ్యవహరిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్లను మంత్రి నారాయణ, శ్రీనివాసులురెడ్డిలు కూల్చివేస్తామనడం సరైన పద్ధతి కాదన్నారు. ఇది మా జాగీరు అన్న రీతిలో వ్యవహరిస్తే కూటమి నేతలకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మంత్రి నారాయణ కు నెల్లూరు ప్రజలు 70 వేలకు పైగా మెజారిటీ ఇచ్చి గెలిపించింది సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడానికా అని ప్రశ్నించారు. ఈ రోజు మంత్రి నారాయణ నెల్లూరు నగరంలో సామాన్యులనే కాదు, వైద్యులను కూడా ఇబ్బంది పెట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. పొగతోటలోని డాక్టర్లకు సంబంధించిన హాస్పిటల్ నేమ్ బోర్డులను తొలగిస్తూ, వారి కట్టడాలను కూల్చి వేస్తూ, మరి కొందరి కట్టడాలను కూల్చివేస్తామంటూ బెదిరింపులకు దిగుతూ డాక్టర్లను మంత్రి నారాయణ భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. నెల్లూరులో పేద, మధ్యతరగతి వారి ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేస్తూ మంత్రి నారాయణ నెల్లూరు ను సర్వ నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా చిన్న చిన్న ఇళ్లను కూడా మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ టేపులతో కొలిపించి మరి పన్నులు వేస్తూ, ప్రజలను పీడించుకుని తింటున్నాడని దుయ్యబట్టారు. పన్నులు కట్టలేని స్థితిలో ఉన్న పేద వారి పై జులుం ప్రదర్శిస్తూ వారి ఇంటి కరెంట్ కనెక్షన్, మంచినీటి కనెక్షన్‌లు కట్ చేసి నారాయణ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే కాదు ప్రజలు ఎవరి పై నైనా తెలుగుదేశం పార్టీ చేస్తున్న అక్రమాలను ముందుగా తెలియజేస్తే వారికి తమ పార్టీ అండగా ఉండడమే కాకుండా వారి పక్షాన నిలబడి న్యాయపోరాటం చేస్తామని తెలియజేశారు. ప్రత్యేకంగా జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి నెల్లూరు నగర నియోజకవర్గానికి విచ్చేసి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత బాలకృష్ణరెడ్డి కుటుంబానికి అండగా నిలబడినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# వాట్సాప్ సందేశంతో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించిన ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 28)

వినుకొండ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థుల ఒక వాట్సాప్ సందేశం రాష్ట్రం మొత్తం ఇంటర్‌కూ మధ్యాహ్న భోజనం పున:ప్రారంభానికి కారణమైందన్నారు ప్రభుత్వచీఫ్‌విప్, ఎమ్మె ల్యే జీవీ ఆంజనేయులు. తనకు పిల్లలు వాట్సాప్ ద్వారా పంపిన సందేశం పై మానవత్వంతో స్పందించి తక్షణం జూనియర్ కళాశాలల్లోనూ విద్యార్థుల ఆకలి తీర్చిన మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామన్నారు. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసినందుకు మంత్రి లోకేష్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు అభినందనలు తెలుపుతూ మంగళవారం సభ, రాష్ట్ర విద్యార్థి యువసేన వార్షికోత్సవ మహాసభ నిర్వహించారు. కళాశాల మైదానంలో రాష్ట్ర విద్యార్థి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులును విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ జీవో నంబర్-77 ద్వారా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు చేసిన దుర్మార్గుడు జగన్ అన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్‌ను అలానే తొలగించి తీరని అన్యాయం చేశాడన్నారు. ఏం రోగం వచ్చిందని విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం ఆపారని ప్రశ్నించారు. లక్షల కోట్లు దోచుకోవడమే ఆలోచించారు గానీ, పిల్లల నోటికాడి కూడు ఆపకూడదనే జ్ఞానం లేకుండా పోయిందన్నారు. అన్యాయం జరిగిందని ఎవరైనా గళమెత్తితే తప్పుడు కేసులు పెట్టి వేధించారని, అందుకే విద్యార్థిలోకం ఆ నియంతను ఇంటికి సాగనంపారన్నారు. సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర ప్రదేశ్ కోసం, 5ఏళ్లలో 20 లక్షలమంది ఉద్యోగాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పవన్ కల్యాణ్ గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు. భవిష్యత్‌లో కూడా రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం కొనసాగుతుందని, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థి నాయకుడు రవికుమార్ రాష్ట్ర విద్యార్థి యువసేనను రోడ్డెక్కించి విద్యార్థుల కోసం పోరాడినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడిన రాష్ట్ర

# మూడు మండలాల్లో రెండు షాపులకు నోటిఫికేషన్

## నూతన మద్యం పాలసీలో భాగంగా గీత కులాలకు కేటాయింపు

## ఎక్సైజ్ సిఐ టి అరుణకుమారి




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 28)

నూతన మద్యం పాలసీలో భాగంగా గీత కులాలకు సంబంధించిన మద్యం దుకాణాల ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసారని పొదిలి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ టి అరుణ కుమారి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు మండాలల్లో గౌడ సామాజిక వర్గానికి రెండు మద్యం దుకాణాలను కేటాయిస్తూ దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రకాశం జిల్లాకి సంబంధించిన వ్యక్తులు మాత్రమే ఈ మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకొనుకుటకు అర్హులన్నారు. ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా పెట్టుకోవచ్చని తెలిపారు. అయితే ఒక్కో దరఖాస్తుకు రూ.2 లక్షలు చొప్పున నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుము చెల్లించాలని వివరించారు. దరఖాస్తుదారులు తమకు సంబంధించిన సబ్ కాస్ట్ సర్టిఫికెట్‌ను సమర్పించవలెనని తెలిపారు. ఈ రెండు మద్యం దుకాణాల దరఖాస్తులు మూడు విధాలుగా సబ్మిట్ చేయవచ్చని ఆమె తెలిపారు. పూర్తి ఆన్‌లైన్ విధానంలో డెబిట్, క్రెడిట్ కార్డులతో పాటు నెట్ బ్యాంకింగ్ పేమెంట్ పద్ధతి ద్వారా పూర్తి చేయవచ్చన్నారు. దరఖాస్తు కోసం మెయిల్ ద్వారా వివరాలు నమోదు చేయాలని, సబ్ మిషన్ తదుపరి పేమెంట్ మోడ్ వచ్చినప్పుడు బ్యాంకు కార్డ్స్ ద్వారా పని పూర్తి చేయవచ్చన్నారు. హైబ్రిడ్ విధానంలో వివరాలు నింపిన తరువాత సిఎఫ్ఎంఎస్ ద్వారా ఎస్‌బిఐ నుండి చలానా వినియోగించి దరఖాస్తును సబ్మిట్ చేయాలన్నారు. మూడో పద్ధతిలో డీడీ తీసుకుని నేరుగా రాష్టంలోని ఎక్సైజ్ స్టేషన్‌కు వచ్చి అప్లికేషన్ పొందవచ్చని తెలిపారు. డీడీ నంబర్ ఆధారంగా ఎక్సైజ్ అధికారులు వెరి ఫై చేసిన తదుపరి వారి రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించామని, ఫిబ్రవరి 5 సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఫిబ్రవరి 7న లాటరీ తీసి లైసెన్స్‌లు అందజేస్తామని ఆమె తెలిపారు.

# మైనార్టీ కళాకారులు పద్మ అవార్డులకు అర్హులు కారా?

## కళా రంగంలో సైతం మైనార్టీల పట్ల వివక్షత చూపిన డబల్ ఇంజన్ సర్కార్

## డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 28)

రాష్ట్రంలో ప్రకటించిన పద్మ అవార్డులలో ఒక్కటి కూడా మైనార్టీ కళాకారుడి పేరు పంపించక పోవడం, కూటమి ప్రభుత్వం మైనార్టీ పేరును ప్రతిపాదించకపోవడం చాలా బాధాకరమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రకాశం జిల్లా డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా అన్నారు. 'ప్రపంచం ఒక పద్మవ్యూహం- కవిత్వమొక తీరని దాహం' అన్నాడు మహాకవి శ్రీశ్రీ. కవిత్వమే కాదు జీవితం లో ప్రతి కళ ఒక తీరని దాహమే. తాగే కొద్దీ దాహం ఎక్కువైనట్లు కళారాధన చేసే కొద్ది ఇంకా ఏదో సాధించాలనే తపన కళాకారులలో పెరుగుతూ ఉంటుందని ఆయన తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించిన సందర్భంగా మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆ కారణంగానే తమ ఆరాధన కార్యక్రమాల్లో ఎన్ని కష్టాలు ఎదురైనా, ఆకలి దప్పులకు గురికావాల్సి వచ్చినా, వెనుకంజ వేయకుండా ముందుకే సాగిపోతూ ఉంటారని చెప్పారు. స్వతంత్ర సమరంలోనూ ఎంతోమంది మైనార్టీలు మన దేశ ప్రజలు స్వేక్షావాయులు పీల్చుకునేందుకు ప్రాణాలకు తెగించి పోరాడారు.ముస్లింలు తినలేని సేవలుచేశారు.యవ్వనంనుంచి వృద్ధాప్యం వరకు ప్రభుత్వ వివిధ పథకాలపై వివిధ కళారూపాలలోరాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చి కళలకే జీవితం అంకితం చేసిన మైనార్టీ కళాకారులు మీ దృష్టికి రాలేదా.. వారికి పద్మ అవార్డు అందుకునే అర్హత లేదా..? అంటూ రాష్ట్ర ప్రభుత్వం పై షేక్ సైదా మండిపడ్డారు. రాష్ట్రంలో ఎంతో మంది మైనార్టీ కళాకారులు న్నారని, వారి కళాసేవులు గుర్తించడంలో ఎందుకు ప్రభుత్వాలు విఫలమవుతున్నాయో ప్రతి మైనార్టీ యువత ఆలోచించు కోవాల్సిన తరుణం అసన్న మైందన్నారు. గమ్యం కంటే సాధనే ఉత్తమమని నమ్మి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి లలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి, విశిష్ట సేవలు అందించి ప్రజలచే మన్ననలు పొంది రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందిన కళాకారుల కు పద్మశ్రీ అవార్డు అందుకునే అర్హత లేదా అంటూ.. ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిత్రలేఖన, నటన, రచన, రంగస్థల దర్శకత్వం వంటి రంగాలలోని కళాకారులను గుర్తించి పలు ఐఏఎస్ అధికారులు ఇచ్చిన ప్రశంసాపత్రాలకు విలువ లేదా, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్.సి. నారాయణ రెడ్డి, సినీ ప్రముఖులు కళాకారుడిని గుర్తించి చేసిన సన్మానాలు,సత్కారాలకు కూటమి ప్రభుత్వం గౌరవించాల్సిన అవసరం లేదా.. అంటూ ఆయన అవార్డుల విషయంలో ప్రభుత్వాన్ని తప్పు పట్టారు. పద్మశ్రీ అవార్డులు ప్రకటించక ముందే సంబంధిత శాఖ రాష్ట్ర అధికారులు ఎందుకు గుర్తించని ఆయన నేరుగా ఘాటుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# కిమ్స్ హాస్పిటల్లో పొట్ట నుంచి 15 కేజీల భారీ కణితి తొలగింపు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 28)

కిమ్స్ హాస్పిటల్ నందు మహిళ కడుపు నుండి 15 కేజీ అతి పెద్ద కణితిను ఆపరేషన్ ద్వారా తొలగించినట్లు వైద్యులు తెలిపారు. 40 సంవత్సరాల వయస్సు గల మహిళ వారం రోజుల నుండి పసర వాంతులు, కడుపు నొప్పి ,పొట్ట ఉబ్బరంతో బాధ పడుతూ కిమ్స్ హాస్పిటల్ నందు గ్యాస్ట్రో ,లాప్రోస్కోపీ సర్జన్ డా ఎం కార్తీక్ బాబు, గైనకాలజిస్ట్ డాక్టర్ సుజనిని సంప్రదించగా ఆమె కి వైద్య పరీక్షలు నిర్వహించి ఆమె కడుపులో పెద్ద కణితి ఉందని, ఆ కణితి ప్రేగుల పై ఒత్తిడి చేయడం వలన పసరవాంతులు అవుతున్నాయని నిర్ధారించారు. డాక్టర్ సుజని, డాక్టర్ కార్తీక్ బాబు, డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనూషల వైద్య బృందం ఆమెకు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి ఆ కణితిని తొలగించారు. కణితి చాలా క్లిష్టమైన అవయవాలు అయిన అండాశయం, ప్రేగులు, గర్భసంచి, పెద్దనరాలు గట్టిగా ఆనుకొని ఉందని డాక్టర్స్ తెలిపారు. ఇంతటి భారీ పరిమాణం గల కణితిని అండాశయం నుండి తొలగించడం చాలా అరుదని, క్లిష్ట తరమని కిమ్స్ హాస్పిటల్స్, ఒంగోలు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీహరిరెడ్డి తెలిపారు. ఇలాంటి అరుదైన వైద్య సేవలు అందించడంలో కిమ్స్ హాస్పిటల్స్ ఎప్పుడూ ముందు ఉంటాయని ఇడి గిరినాయుడు తెలిపారు. కిమ్స్ హాస్పటల్స్ సిఓఓ అంకిరెడ్డి సర్జరీని విజయవంతం చేసిన వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# మంత్రి స్వామిని కలిసిన వై పాలెం బిజెపి ఇంచార్జి ఎనుముల నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 28)

అమరావతి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామిని మంగళవారం యర్రగొండపాలెం నియోజకవర్గ బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఎనుముల నాగేశ్వరావు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యనుముల నాగేశ్వరరావు మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంకు ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఎక్కువగా మంజూరు చేసి ఎస్సీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మంత్రి స్వామి సానుకూలంగా స్పందించి నియోజకవర్గానికి ఎస్సీ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దారవీడు అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, దోర్నాల అధ్యక్షులు సూరవరం గండి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సహకారంతో గ్రేటర్ వినుకొండ అభివృద్ధి

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

## ప్రజా సమస్యలపై వినుకొండ మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి వార్డు పర్యటనలు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 28)

ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ శాఖమంత్రి నారాయణ సహకారంతో వినుకొండ పట్టణాన్ని గ్రేటర్ వినుకొండగా, రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాతామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. భవిష్యత్ అవసరాల మేరకు పట్టణాన్ని నలువైపులా విస్తరిస్తామని, ఆగిపోయిన అమృత్ మంచినీటి పథకం, అర్బన్ హౌసింగ్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ లబ్దిదారులకు 6నెలల్లో పూర్తిచేసిన ఇళ్లు అంది స్తామన్నారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంగళవారం వినుకొండలో పలు వార్డుల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పర్యటించారు. స్థానిక 23, 31, 32 వార్డుల్లో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్లపై వచ్చిన అర్జీలు పరిష్కరించాలని అధికారు లు, మున్సిపల్ ఛైర్మన్‌కు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినుకొండ పట్టణం చుట్టుపక్కల పంచాయతీల పరిధిలో ఉండి అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ప్రాంతాలన్నింటి నీ గ్రేటర్ పరిధిలోకి తీసుకుని వస్తామన్నారు. మంచినీరు, రోడ్లు, ఇతర సౌకర్యాల కోసం స్థానిక ప్రజల నుంచి ఉన్న వినతుల మేరకే ఆ నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే పట్టణాని కి అవుటర్ రింగ్ రోడ్డు కూడా రానుందన్నారు. 5 లక్షల జనాభా వినుకొండలో ఉన్నా ఇబ్బంది లేకుండా ఎన్నెస్పీ కాలనీలో స్టేడియం, పార్కు, స్విమ్మింగ్‌పూల్, షాదీఖానా అన్ని నిర్మాణాలు చేపడతామన్నారు. జగన్ నిర్వాకం కారణంగా నాడు ఏసియన్ బ్యాంకు నుంచి వచ్చిన 3వేల కోట్లు నిధులు మురిగిపోయాయన్నారు. నాడు అర్బన్ హౌసింగ్ వెంకయ్యానాయుడు రాష్ట్రానికి లక్షల ఇళ్లు ఇచ్చారని, వాటిల్లో వినుకొండకు 4వేలకు పైగా తీసుకువచ్చామని తెలిపారు. కానీ వైకాపా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే నిర్వకం కారణంగా అన్నీ ఎక్కడివక్కడే ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత మంచినీటి పథకం కోసం రూ.159 కోట్లు తెస్తే దానిని అటకెక్కిం చారని వాపోయారు. ఇప్పుడు అవన్నీ పూర్తిచేస్తామని కొత్తగా ఇళ్లు కూడా అందిస్తామన్నారు. పట్టణాల్లో 2సెంట్లు, పల్లెల్లో 3సెంట్ల స్థలాలకు త్వరలోనే పట్టాలు ఇస్తామన్నారు. వినుకొండ పట్టణ పరిధిలోఇళ్లు కావాలి అనుకునే వారు మున్సిపల్ కమిషనర్‌ను కలసి 2 రోజుల్లో దరఖాస్తులు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో హౌసింగ్ అధికారుల్ని కలసి వినతులు ఇవ్వాలన్నారు. వినుకొండకు ఎన్నినిధులు కావాలన్నా ఇచ్చేందుకు సీఎం సుముఖంగా ఉన్నారని, పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలసి పనిచేద్దామన్నారు. రాష్ట్రంలో ప్రతిపేదవాడికి ఇల్లు ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా తెలిపారు. వైకాపా ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించిన అమరావతిని చంద్రబాబు తిరిగి ముందుకు తీసుకుని వెళ్తున్నారని.. కేంద్రం నుంచి రూ.15వేల కోట్లు నిధులు సాధించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటే ప్రపంచంలోనే గుర్తింపు ఉండేలా తీర్చిదిద్దుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.



# పురస్కార గ్రహీతకు సన్మానం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 28)

ఈ నెల 26వ తేదీ ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ కవాతు మైదానంలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా పొదిలి మండల తహశీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి ప్రతిభా పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, కల్లూరి రవికుమార్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.